ప్రజాశక్తి
కడప

శుక్రవారం
జనవరి - 5
2018
పేజీలు : 12



బిఆర్‌జిఎఫ్‌పై ఆశలు

- రూ.50 కోట్లతో ప్రతిపాదనలు?
- ఐదేళ్లపాటు నిధుల విడుదలకు ఛాన్స్

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

కేంద్రం వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధిపై దృష్టి సారించింది. నాలుగేళ్లుగా రద్దయిన బిఆర్‌జిఎఫ్ నిధుల పునరుద్ధరణ అవకాశాలపై ఆశలు రేకెత్తించాయి. దేశంలోని 137 జిల్లాలను అత్యంత వెనుకబడిన ప్రాంతాలుగా గుర్తించింది. వాటి అభివృద్ధికి ఐదేళ్లపాటు నిధులను విడుదల చేయనున్నట్లు తెలుస్తోంది. ఎపిలో విశాఖపట్నం, విజయనగరం, కడప జిల్లా లను ఎంపిక చేసింది. వెనుకబడిన జిల్లాల వెనుకబాటుతనానికి కారణాలను అన్వేషించి ప్రతిపాదనలను సిద్ధంచేసి పంపించాలని ఆదేశించింది. జిల్లా యంత్రాంగం అభివృద్ధి ప్రతిపాదనలను సిద్ధం చేసింది. ఈ నెల 4, 5 తేదీల్లో డిల్లీలో రెండ్రో జులపాటు నిర్వహిస్తున్న వర్క్‌షాపునకు జాయింట్ కలెక్టర్ హాజరయ్యారు.

దేశంలోనే అత్యంత వెనుకబడిన జిల్లాల్లో కడప ఒకటిగా నిలిచింది. రాష్ట్రంలోని విశాఖపట్నం, విజయనగరం, కడపజిల్లాల తలసరి ఆదాయం, మౌలిక సదుపాయాలు, పెట్టుబడుల గమ్యస్థానాల్ని పరిశీలిస్తే కడప జిల్లా అత్యంత వెనుకబడి కనిపిస్తోంది. జిల్లా యంత్రాంగం విద్య, వైద్యం, ఆరోగ్యం, వ్యవసాయం, పరిశ్రమలు, మౌలిక వసతులు, తలసరి ఆదాయం, మార్కెటింగ్ మొదలగు పారామీటర్లను పరిగణలోకి తీసుకుని ప్రతిపాదనలు సిద్ధం చేసింది. రూ.50 కోట్ల వ్యయంతో 4లో



బద్వేలులో
భారీ అగ్నిప్రమాదం

రెండు వేల గుడిసెలు దగ్ధం
అదుపుకాని మంటలు - నిరాశ్రయులైన పేదలు

ప్రజాశక్తి-బద్వేలు

పట్టణంలోని స్థానిక నెల్లూరు రోడ్డులో పాలిటెక్నిక్ కాలేజీ వెనుక వైపున ఉన్న నిరుపేదల కాలనీలో ప్రమాదవశాత్తు భారీ అగ్నిప్రమాదం జరిగింది. భూపోరాట కమిటీ ఆధ్వర్యంలో ఇక్కడ ఏడాది క్రితం ఐదు వేల గుడిసెలు వేసుకొని పేదలు నివాసం ఉంటున్నారు. గురువారం రాత్రి ఏడు గంటల ప్రాంతంలో ఓ వృద్ధరాలు వంట చేస్తుండగా ప్రమాదవశాత్తు గుడిసెకు మంటలు అంటుకున్నాయి. గుడిసెల్లో ఉన్న ప్రజలు భయంతో బయటికి పరుగులు తీశారు. అదే సమయంలో గాలి కూడా ఎక్కువగా వీయడంలో మంటలు అన్ని గుడిసెలకు వ్యాపించాయి. గుడిసెల్లో ఉన్న సిలిండర్లు కూడా ఎక్కువగానే పేలి సుమారు రెండు వేల గుడిసెలు దగ్ధమయ్యాయి. కొద్దిసేపు ఈ ప్రాంతంలో భయానక వాతావరణం సంభవించింది. గుడిసెలో ఉన్న ప్రజలు బిక్కుబిక్కు మంటూ వణిపోయారు. ఈ ఘటనలో సుమారు నాలుగు వేల కుటుంబాలు నిరాశ్రయులు అయ్యారు. మూడు ఫైరింజన్‌లతో మంటలు అదుపు చేశారు. అయి నప్పటికీ మంటలు అదుపులోకి రాలేదు. ఈ సంఘటనపై ఆస్థి, ప్రాణ నష్టం గురించి వివరాలు తెలియ్సాలి ఉంది.

చిత్రలేఖనంలో
చిచ్చర పిడుగులు

6లో

ఎసిబి వలలో
రెవెన్యూ చేప

ప్రజాశక్తి - రైల్వేకోడూరు

తహాశీల్దారు కార్యాలయంలో సర్వేయర్‌గా పనిచేస్తున్న చౌడవరం శ్రీరాములు రూ.10 వేలు లంచం తీసుకొంటూ ఎసిబి వలలో చిక్కాడు. ఎసిబి డిఎస్‌పి నాగరాజు ఆధ్వర్యంలో గురువారం తహాశీల్దారు కార్యాలయంలో దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్‌పి మాట్లాడుతూ మండలంలోని చియ్యవరం పంచాయతీ మొలకలపోడుకు చెందిన యు.సుబ్బనరసమ్మకు చెందిన 3.5 ఎకరాల మామిడి తోటకు సంబందించి సరిహద్దులు చూపేందు కోసం 2017 మార్చిలో సర్వే కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకొన్నారని పేర్కొన్నారు. 2017 నవంబర్‌లో సర్వేయర్ సర్వే పూర్తి చేశాడని, ఆ సర్వే చేసిన రిపోర్టును ఇవ్వాల్సిందిగా సుబ్బనరసమ్మ కోరగా రూ.10 వేలు నగదు ఇస్తేనే రిపోర్టు ఇస్తానని చెప్పాడన్నారు. సుబ్బనరసమ్మ తన సమీప బంధువైన రమేష్‌తో సంప్రదించి తమను ఆశ్రయించారని తెలిపారు. గురువారం సాయంత్రం 6.30 గంటల సమయంలో రెవెన్యూ కార్యాలయం వద్ద రూ.10 వేలు లంచం తీసుకుంటుండగా సర్వేయర్‌ను రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నామన్నారు. అతని నుంచి నగదును స్వాధీనం చేసుకొని రికార్డులు పరిశీలిస్తున్నామని తెలిపారు. ఈ దాడుల్లో ఎసిబి సిఐలు రామచంద్ర, సుధాకర్‌రాజు, సిబ్బంది పాల్గొన్నారు.

లంచం తీసుకుంటూ పట్టుబడిన సర్వేయర్



రికార్డులను పరిశీలిస్తున్న ఎసిబి సిఐ రామచంద్ర బృందం (ఇన్‌సెట్‌లో) సర్వేయర్


విద్యార్థులను అభినందిస్తున్న కరస్పాండెంట్ ఎంవి కుమార్

కథా శిబిరానికి సిల్వర్‌బెల్స్ విద్యార్థుల ఎంపిక

ప్రజాశక్తి - రైల్వేకోడూరు

గుజరాత్‌లో ఈనెల 26 నుండి 13వ తేదీ వరకూ శ్రీ వేదిక్ మిషన్ ట్రస్టు ఆధ్వర్యంలో జరగనున్న 20వ రాష్ట్రీయ కథా శిబిరానికి సిల్వర్‌బెల్స్ ఇంగ్లీషుమీడియం హైస్కూల్ విద్యార్థులు ఎంపికైనట్లు కరస్పాండెంట్ ఎం.వి.కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ శిబిరానికి కడప జిల్లా నుంచి 20 మంది విద్యార్థులు ఎంపిక కాగా అందులో జె.హర్షవర్ధన్‌రెడ్డి, ఎ.జశ్వంత్ అనే 9వ తరగతి విద్యార్థులు సిల్వర్‌బెల్స్ విద్యార్థులు కావడం సంతోషంగా ఉందని అన్నారు. ఈ శిబిరానికి ఎంపికైన విద్యార్థులను కరస్పాండెంట్‌తో పాటు ప్రధానోధ్యాయులు రాహుల్‌ను అభినందించారు.

సంగీత పాఠశాల నిర్మాణం తప్పనిసరి

ప్రజాశక్తి-బద్వేలు

పట్టణంలో సంగీత పాఠశాల నిర్మాణం తప్పనిసరిన అని నాయీ బ్రాహ్మణ సేవా సంఘం బద్వేలు మండల కార్యదర్శి శివశంకర్ పేర్కొన్నారు. గురువారం స్థానిక త్యాగరాజ కాలనీలో త్యాగరాజ స్వామి 171వ ఆరాధన మహోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ బద్వేలు పట్టణంలో ప్రభుత్వం త్యాగరాజు సంగీత పాఠశాలను నిర్మించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వెంకటసుబ్బయ్య, వాసు, కుమార్, రాము, సురేష్, వెంకటేష్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న కలెక్టర్ బాబురావునాయుడు

కలెక్టర్ అకస్మిక తనిఖీ

ప్రజాశక్తి - పోరుమామిళ్ళ

మండలంలోని తిమ్మారెడ్డిపల్లె, చిన్నయరసాలలో నిర్వహించిన ఐదో విడత జన్మభూమి కార్యరకమాన్ని కలెక్టర్ బాబురావునాయుడు గురువారం సాయంత్రం అకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా పింఛన్‌లు, మరుగుదొడ్లు, రేషన్ కార్డులను పంపిణీ చేయాలని అధికారులకు ఆదేశించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొన్న ప్రతి ఇంటికీ మరుగుదొడ్డి ఉండాలనే లక్ష్యంగా పూర్తి చేసే విధంగా అధికారులు ప్రత్యేక శ్రద్ధతో పనిచేయాలని సూచించారు. అందుకు ప్రజలు అధికారులకు సహకరించాలన్నారు. మరుగుదొడ్లు నిర్మించుకోవడం వల్ల బహిరంగ మల విసర్జన నిర్మూలించడంతో పాటు మహిళల ఆత్మగౌరవాన్ని కాపాడాలన్నారు. అనంతరం జన్మభూమి కార్యక్రమంలోని రికార్డులను పరిశీలించారు. ఎవైనా సమస్యలుంటే ఆర్జీల రూపంలో అధికారులకు ఇస్తే వెంటనే పరిష్కారిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో తహశీల్దార్ శేషా రాంసింగ్, ఎంపిడిఒ రామకృష్ణయ్య, అధికారులు పాల్గొన్నారు.

ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయి : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - రైల్వేకోడూరు

రాష్ట్రంలోని ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయని ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు అన్నారు. గురువారం వైసిపి కార్యాలయంలో ఆయన కార్యకర్తలతో కలిసి విలేకర్లతో మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజాస్వామ్య పాలన సాగడంలేదని నియంత పాలన సాగుతోందని విమర్శించారు. జన్మభూమి కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కడప ఎంపి వైఎస్ అవినాష్‌రెడ్డి మాట్లాడుతుండగా మైక్ లాగడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఈ నియంత పాలన ఎన్నో రోజులు కొనసాగదని రాబోయే ఎన్నికలలో చంద్రబాబునాయుడుకు ప్రజలు తగిన బుద్ధి చెప్పడం ఖాయమని చెప్పారు. ఎంపి మాట్లాడుతుండగా టిడిపి నాయకులు మైక్‌లాగుకొని అవమానించడం సిగ్గుచేటని మండిపడ్డారు. కార్యక్రమంలో వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి పంజం సుకుమార్‌రెడ్డి, మండల కన్వీనర్ సుధాకర్‌రాజు, చిట్వేలి మండల కన్వీనర్ చొవ్వ శ్రీనివాసులరెడ్డి, మండల నాగేంద్ర, రౌఫ్, జయపాల్‌రెడ్డి, రాజేంద్ర, నందాబాలా, సుదర్శన్‌వర్మ, రాజారెడ్డిలు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కొరముట్ల

విద్యాసాగర్‌రెడ్డి సేవలు చిరస్మరణీయం


సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే మధన్‌మోహన్‌రెడ్డి

ప్రజాశక్తి - రాజంపేట

కాశిరెడ్డి విద్యాసాగర్‌రెడ్డి విద్యుత్ అభివృద్ధి కోసం చేసిన సేవలు చిరస్మరణీయమని మాజీ రాజ్యసభ సభ్యులు మైసూరారెడ్డి అన్నారు. గురువారం స్థానిక ఎబి చంద్రారెడ్డి కళ్యాణ మండపంలో ఆయన సంస్మరణ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తక్కువ రేటుతో విద్యుత్‌ను వాటర్ ప్లాంట్స్‌కు సరఫరా చేయుటకు విద్యాసాగర్‌రెడ్డి అనుమతి ఇవ్వడం మరువరానిదన్నారు. నిజాయతీగా పనిచేసి అందరిచేత మన్ననలను పొందారని కొనియాడారు. మాజీ శాసనసభ్యులు కసిరెడ్డి మధన్‌మోహన్‌రెడ్డి మాట్లాడుతూ రాజంపేట అభివృద్ధి గురించి పలుమార్లు తనతో చర్చించారని ఆయన సలహాల ప్రకారం రాజంపేటకు వందశాతం విద్యుదీకరణ చేపట్టామన్నారు. ప్రభుత్వ విప్ మేడా మల్లికార్జునరెడ్డి మాట్లాడుతూ నిగర్వి, స్నేహశీలి సిబ్బందిని పల్లెత్తుమాటనకుండా వారికి మంచి మాటలతోనే పనులు చేయించి ఆశాఖ అభివృద్ధికి ఎనలేని కృషి చేశారన్నారు. కార్యక్రమంలో డాక్టర్ స్రవంతి, శివరామిరెడ్డి, ఆర్.నాగేంద్రారెడ్డి, దేవానందరెడ్డి, ట్రాన్స్‌కో ఎస్ఇ ముమ్మడి శివప్రసాద్‌రెడ్డి, హరిబాబు, గోపిరెడ్డి, శ్రీనివాసులరెడ్డి, విద్యుత్ డిఇలు, ఎడిఇలు, ఎఇలు, సిబ్బంది పాల్గొన్నారు.

సైకిలింగ్‌తో ఆరోగ్యం సాధ్యం

ప్రజాశక్తి - రైల్వేకోడూరు

ప్రతి రోజూ సైకిలింగ్ చేయడం ద్వారా ఆరోగ్యంగా ఉండొచ్చని ప్రత్యేక రక్షక దళం కమాండెంట్ బి.వి.రామిరెడ్డి అన్నారు. గురువారం ఎస్‌పిఎఫ్ సిబ్బంది నిర్వహిస్తున్న సైకిల్ ర్యాలీ మధ్యాహ్నం 2 గంటలకు కోడూరుకు చేరుకుంది. స్థానిక సిఐ సాయినాథ్, ఎస్ఐ భక్తవత్సలం, ఎస్‌పిఎఫ్ సిబ్బంది వారికి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కమాండెంట్ రామిరెడ్డి మాట్లాడుతూ సైకిల్ తొక్కడం ద్వారా ఆరోగ్యంతో పాటు పర్యావరణ పరిరక్షణ సాధ్యమవుతుందని చెప్పారు. వాహనాలు నడపడం ద్వారా కాలుష్యంతో పాటు అనారోగ్యాలకు గురవుతున్నారని వాటిని నివారించేందుకు సైకిల్ తొక్కే విధంగా ప్రజలలో అవగాహన కల్పించేందుకు ఈ ర్యాలీని గత డిసెంబరు 27న శ్రీకాకుళం నుంచి ప్రారంభించామని జనవరి 7వ తేది అనంతపురంకు చేరుకుంటామని అన్నారు. దాదాపు 1168 కిలో మీటర్లు ఈ ర్యాలీ కొనసాగుతుందన్నారు. గురువారం నెల్లూరు జిల్లా నాయుడుపేట నుంచి దాదాపు 100 కిలో మీటర్లు రైతుల ద్వారా కోడూరుకు చేరుకొన్నామన్నారు. ప్రత్యేక రక్ష దళం, 65 మంది సిబ్బంది ఈ ర్యాలీ నిర్వహిస్తున్నామని అన్నారు. ఎస్‌పిఎఫ్ అడిషనల్ డిజి మాదిరెడ్డి ప్రతాప్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నామని తెలియజేశారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్ మనోహర్, శంకర్‌రావు, ఇన్‌స్పెక్టర్ ఎన్.వి.రాజు, ఎస్ఐ పద్మనాభం, సిబ్బంది పాల్గొన్నారు.


సైకిల్ ర్యాలీతో కోడూరుకు చేరుకున్న ఎస్‌పిఎఫ్ సిబ్బంది

విద్యతోనే ఉన్నత స్థానాలు


మాట్లాడుతున్న విశ్రాంత డిప్యూటీ డిఇఒ

ప్రజాశక్తి - రాజంపేట

విద్యతోనే ఉన్నత స్థానాలను అధిగమించవచ్చని విశ్రాంత డిప్యూటీ డిఇఒ కృష్ణకుమార్ అన్నారు. గురువారం మండల పరిధిలోని హస్తవరం చెర్లోపల్లె జిల్లా పరిషత్ హైస్కూల్‌లో 10వ తరగతి విద్యార్థులు ప్రధానోపాధ్యాయులు పిపి ప్రతాప్‌దేవ్ వర్మ ఆధ్వర్యంలో స్టడీ మెటీరియల్స్‌ను అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులు ఎంతో బిడ్డలపై ఆశలు పెట్టుకొని ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ అప్పులు చేసి చదివిస్తున్నారన్నారు. కాని వారి కష్టాలను గుర్తించి ఇష్టపడి చదివి ఉత్తమ మార్కులు సాధిస్తే తల్లిదండ్రులకు ఆనందమని పేర్కొన్నారు పదో తరగతి పరీక్షలు త్వరలో జరగనున్నాయని వాటిని దృష్టిలో పెట్టుకొని విద్యార్థులు ఎక్కువ సమయాన్ని చదువుకోసం కేటాయించాలన్నారు. కార్యక్రమంలో యుటిఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నాగేశ్వర్‌గౌడ్, మందపల్లి ప్రధానోపాధ్యాయులు ఎ.వి.భాస్కర్‌రాజు, జిల్లా అధ్యక్షులు చెంగల్‌రాజు, మండల ప్రధాన కార్యదర్శి వెంకటసుబ్బ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సమస్యలను పరిష్కరిస్తాం

ప్రజాశక్తి - కలసపాడు

ప్రజా సమస్యలను పరిష్కరించడమే జన్మభూమి-మా ఊరు లక్ష్యమని తహశీల్దార్ రాజేంద్ర అన్నారు. గురువారం అయన మాట్లాడుతూ వ్యవసాయ పరమైన భూములలో ఏమైనా ఆన్‌లైన్‌లలో సమస్యలుంటే వాటిని సత్వరమే పరిష్కరిస్తామని ఆయన అన్నారు. ఎంపిడిఒ పింఛన్‌ల విషయంలో అర్హులైన వారికి అందిస్తామన్నారు. ప్రజలు ఎవైనా సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. కార్యక్రమ ంలో ఎంపిడిఒ మైథలీ, పశువైద్యాధికారి చెన్నారెడ్డి, ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ ఓబన్న, పంచాయతీరాజ్ ఎఇ వెంకటరత్నం, ఎంఇఒ శ్రీనివాసులు, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు, పాల్గొన్నారు.


క్యాలండర్‌ను ఆవిష్కరిస్తున్న మల్లికార్జునరెడ్డి

విద్యా సమస్యలపై పోరాడాలి

ప్రజాశక్తి - రాజంపేట

విద్యా సమస్యలపై టిఎన్ఎస్ఎఫ్ నాయకులు పోరాడాలని ప్రభుత్వ విప్ మేడా మల్లికార్జునరెడ్డి అన్నారు. గురువారం టిడిపి కార్యాలయంలో టిఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు వేణుగోపాల్ ఆధ్వర్యంలో 2018 క్యాలండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు ఎంతో అనుభవంతో సంక్షేమ పథకాలను సమర్ధవంతంగా అందిస్తున్నారన్నారు. ఈ పథకాలన్నిటిని విద్యార్థుల్లోకి తీసుకువెళ్లి వారికి వివరించే బాధ్యత ఎంతైనా ఉందని గుర్తు చేశారు. సకాలంలో ఫీజు రీయంబర్స్‌మెంట్, మెస్ ఛార్జీలు, స్కాలర్‌షిప్‌లు ప్రభుత్వం అందిస్తోందన్నారు. గడచిన మూడున్నర సంవత్సర కాలంలో ప్రభుత్వ, ప్రయివేటు రంగాలలో దాదాపు 5 లక్షల ఉద్యోగులు అందించిన ఘనత టిడిపిదే అన్నారు. కార్యక్రమంలో టిడిపి జిల్లా మహిళ అధ్యక్షురాలు ఎం.శ్రీవాణి, టిఎన్ఎస్ఎఫ్ నాయకులు శివకృష్ణ, భాస్కర్‌రావు, వంశీ, బాను, మౌలాన, టిడిపి నాయకులు, కెఎస్ నరసింహ, బాపనయ్యనాయుడులు పాల్గొన్నారు.

మాంసం దుకాణాల తనిఖీ

ప్రజాశక్తి - రైల్వేకోడూరు

పట్టణంలోని మాంసం దుకాణాలను గురువారం రాష్ట్ర మాంస ఉత్పత్తుల అభివృద్ధి శాఖ చైర్మన్ చంద్రదండు ప్రకాష్‌నాయుడు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాంసం దుకాణాల యజమానులు పరిశుభ్రత పాటించాలని, ఎక్కడపడితే అక్కడ దుకాణాలను ఏర్పాటు చేయరాదని అన్నారు. గ్రామ పంచాయతీ అనుమతితో ఈ విక్రయాలను చేపట్టాలని ఆయన అన్నారు. పంచాయతీ ఇఒ శివశంకర్‌రాజుతో కలిసి శుభ్రత పాటించని కొన్ని దుకాణాలకు జరిమానా విధించారు. కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.


అపరాధ రుసుము వసూలు చేస్తున్న చైర్మన్ ప్రకాష్‌నాయుడు



తైక్వాండో ఛాంపియన్ విద్యార్థిని అభినందిస్తున్న మేడా

నేటి విద్యార్థులే రేపటి పౌరులు

ప్రజాశక్తి - నందలూరు

నేటి విద్యార్థులే రేపటి భావి పౌరులని ప్రభుత్వ విప్ మేడా వెంకటమల్లికార్జునరెడ్డి పేర్కొన్నారు. గురువారం అరవపల్లెలోని ఆర్అండ్బి అతిథి గృహం వద్ద జాతీయ తైక్వాండో ఛాంపియన్ బాలాజీ కావ్యశ్రీ మణిమాల, నాగిరెడ్డిపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని అభినందించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ నందలూరు ఐఎఎస్లకు పుట్టినిల్లు అని దీంతో పాటు కళలు, ఆటలు, సాంస్కృతిక కారక్రమాలు, మత సామరస్యానికి ప్రతీక అని కొనియాడారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి శ్రీనివాసులు, తహశీల్దార్ చంద్రశేకర్, ఎంపిడిఒ మల్లీశ్వరి, ఇఒర్డి ప్రసాద్, ఒంటిమిట్ట సిఐ రవికుమార్, ఎస్ఐ ప్రతాప్రెడ్డి, మాజీ ఆర్టిసి రీజనల్ ఛైర్మన్ యెద్దల సుబ్బరాయుడు, ఆస్పత్రి కమిటీ ఛైర్మన్ ఒంటిమిట్ట నరసింహారెడ్డి, టిడిపి మహిళ అధ్యక్షురాలు మల్లెల శ్రీవాణి, రాజంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్ష, ఉపాధ్యక్షులు చమర్తి సురేష్రాజు, తాటి సుబ్బరాయుడు, మండల టిడిపి అధ్యక్షులు లక్ష్మీనరసయ్య, ఎంపిటిసిలు తాటి లక్ష్మీదేవి, శ్రీరాములు, వార్డుమెంబర్ తోట శివశంకర్, ధనుంజయనాయుడు, నవాబ్జాన్, గౌస్పీర్, మండల కో ఆప్షన్ సభ్యులు మున్వర్బాష, కార్యకర్తలు, ప్రజలు, అధికారులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలను పరిష్కరిస్తాం

ప్రజాశక్తి - కాశినాయన

ప్రజా సమస్యలను పరిష్కరిస్తామని ఎమ్మెల్యే జయరాములు అన్నారు. గురువారం మండల పరిధిలోని ఆకునాపల్లె గ్రామంలో జరిగిన జన్మభూమి కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వ పథకాల గురించి ఆయన మాట్లాడారు. గ్రామంలో ఉదయం 7 గంటల నుండి పశు వైద్యాధికారి కోటేశ్వరరావు వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి పశువులకు వైద్య పరీక్షలు చేశారు. కార్యక్రమంలో తహశీల్దార్ ఉదయ్సంతోష్, ఎంఇఒ బాల ఓబయ్య, ఇతర శాఖల అధికారులు, అదే విధంగా కోడుగుడ్లపాడు గ్రామంలో కూడా ఎంపిడిఒ సుజనకుమార్ ఆధ్వర్యంలో జన్మభూమి కార్యక్రమం నిర్వహించారు. డిటి వెంకటేశ్వర్లు, ఆర్డబ్ల్యుఎస్ జెఇ అల్లాబకాస్, సాక్షరభారత్ ఎంసిఒ హుసేన్బాబు, అధికారులు పాల్గొన్నారు.

విద్యుత్శాఖఫోన్ నెంబర్లు

ఫ్యూజ్ ఆఫ్ కాల్ (నార్త్)	242355
ఫ్యూజ్ ఆఫ్ కాల్ (సౌత్)	241756
ఫ్యూజ్ఆఫ్ కాల్ (వెస్ట్)	241418
ఫ్యూజ్ ఆఫ్ కాల్ (ఈస్ట్)	277455
ఏఇ (విద్యుత్ భవన్)	257344
ఏఇ ఆపరేషన్స్	244873

అత్యవసర సర్వీసులు

ఎమర్జెన్సీ (ఆల్సర్వీసెస్)	108
ఎలక్ట్రిసిటీ	1912
వాటర్ వర్క్స్	241898, 243104
ఎపిఎస్ఆర్టిసి ఎంక్వైరి	244160, 7382925080
ఏపిఎస్ఆర్టిసి రిజర్వేషన్	243402
రైల్వే ఎంక్వైరీ	242131, 131
ఆల్ఇండియా రేడియో	244196
హెడ్పోస్టాఫీసు	241600

జన్మభూమిని అడ్డుకున్న సిపిఎం నాయకులు

ప్రజాశక్తి-బద్వేలు

బద్వేలు పట్టణంలో 9, 10, 11 వార్డులకు సంబంధించి పూసలవాడలో చేపట్టిన జన్మభూమి కార్యక్రమాన్ని సిపిఎం పట్టణ కమిటీ ఆద్వర్యంలో అడ్డుకున్నారు. ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి పివి రమణ మాట్లాడుతూ సుందరయ్య కాలనీలో సుమారు రెండు వేల కుటుంబాలు నివాసముంటున్నారని, వారికి సరైన మౌలిక సదుపాయాలు లేక చాలా ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. గతంలో జరిగిన జన్మభూమి కార్యక్రమంలో ప్రజా సమస్యలపై అనేక అర్జీలు పెట్టుకొన్న వారికి ఇంతవరకు పరిష్కారం చూపడం లేదన్నారు. ప్రజా సమస్యలు పరిష్కరించలేని ఈ ప్రభుత్వం జన్మభూమి నిర్వహించడం ఎందుకని ఆయన ప్రశ్నించారు. పేదలకు నివాసం ఉన్న ప్రాంతాలలో బ్రహ్మంసాగర్ కుళాయి కనెక్షన్ పేదలకు ఉచితంగా ఇచ్చి, సుందరయ్య కాలనీలో వెంటనే మౌలిక సదుపాయాలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. అర్హులైన వృద్ధులకు, వితంతువులకు పింఛన్లు మంజూరు చేయాలన్నారు. 16 సంవత్సరాలు నుంచి నివాసం ఉంటున్న పేదలకు వెంటనే ఇంటి పట్టాలు మంజూరు చేయాలన్నారు. మున్సిపాలిటీలో మరుగుదొడ్ల నిర్మాణలలో జరిగిన అవినీతిపై విచారణ చేయాలని తెలియజేశారు. కార్యక్రమంలో చాంద్బాషా, డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు చిన్ని, షరీఫ్, నాయకులు రవి, వర కుమార్, బ్రహ్మయ్య, సుబ్బారావు, పీరా, వెంకటసుబ్బయ్య పాల్గొన్నారు



అధికారులను నిలదీస్తున్న సిపిఎం నాయకులు

సోషలిస్ట్ వ్యవస్థపై అవగాహన అవసరం



సమావేశంలో మాట్లాడుతున్న చంద్రశేఖర్

ప్రజాశక్తి-బద్వేలు

నేటి యువతకు సోషలిస్ట్ వ్యవస్థపై ప్రజలకు అవగాహన అవసరమని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి.చంద్రశేఖర్ పేర్కొన్నారు. గురువారం స్థానిక సుందరయ్య భవన్లో సిపిఎం డివిజన్ కార్యదర్శి ప్రభాకర్రెడ్డి అధ్యక్షతన బద్వేలు పట్టణ కమిటీ, బద్వేలు రూరల్ ఆర్గనైజింగ్ కమిటీ, పోరుమామిళ్ళ రూరల్ ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు సంయుక్త విసృతస్థాయి సమావేశంలో నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ ఈ నెల 22, 23వ తేదీలలో కడపలో చేపట్టే జిల్లా 10వ మహాసభలలో జిల్లాలోని రాజకీయ, ఆర్థిక పరిస్థితులపై ప్రతినిధులు స్థిరమైన చర్యలు జరిపి నిర్థిష్టమైన ప్రతిపాదనలు రూపొందించి భవిష్యత్ మూడు సంవత్సరాల ప్రజా సమస్యలపై ఆందోళనలు, పోరాటాలు చేస్తామన్నారు. నేడు భారత రాజ్యాంగ దిశ, నిర్దేశం, స్ఫూర్తి, సామ్యవాదం నుంచి సంస్కరణ వాద వైఖరికి ప్రజలను బోల్తా కొట్టిస్తున్న నేటి పాలకుల కుట్రలను బట్టబయలు చేసి నేటి యువతకు సోషలిస్ట్ వ్యవస్థపై అవగాహన కల్పిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు వెంకటరమణ, పివి రమణ, భైరవప్రసాద్, పీరయ్య, మాసా పెంచలరాజు పాల్గొన్నారు.

ప్రయివేటు బ్యాంక్లకు ధీటుగా ఎపిజిబి

ప్రజాశక్తి - కలసపాడు


ప్రయివేటు బ్యాంకులకు ధీటుగా ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంక్ సేవలందిస్తోందని జిల్లా ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంక్ ఛైర్మన్ ఎ.వెంకటరెడ్డి అన్నారు. గురువారం ఆయన మండలంలోని ఎపిజిబి బ్యాంక్ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం బ్యాంక్లోని రికార్డులను, గదులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో 23.5 కోట్లతో లావాదేవీలు నడుస్తున్నాయన్నారు. ఖాతాదారులు తమ డిపాజిట్లను రూ.12.3 కోట్లు డిపాజిట్లు, రూ.11.2 రుణాలు ఉన్నాయని అన్నారు. 63 లక్షల మంది ఖాతాదారులు, 51 లక్షల డిపాజిట్, 12 లక్షల మంది రుణాలు పొందారన్నారు. ఈ ఏడాది 8 లక్షలకు పైబడిన వ్యవసాయ దారులకు రూ.86 కోట్లు వ్యవసాయానికి ఇచ్చామన్నారు. అలాగే 95,500 గ్రూప్లకు 2200 కోట్లు రుణాలు మంజూరు చేశామన్నారు. నూతనంగా జనవరి 1 నుండి ఏర్పాటు చేసిన హ్యాపీ హోమ్ లోన్ మేళ్ల ఫిబ్రవరి 28 వరకు ఎలాంటి డాకుమెంట్ చార్జీలు లేకుండా త్వరతగతిన రుణాలు మంజూరు చేస్తామన్నారు. బ్యాంక్లో ఎక్కువ మొత్తం తీసుకొన్నవారికి 8.45 శాతంతో వడ్డి చెల్లిస్తారన్నారు. డిసెంబరు నాటికి జిల్లాలో 167 కోట్ల రుణం బ్యాంక్లోకి వచ్చిందన్నారు. బ్యాంక్ ఖాతాదారులు బ్యాంక్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు. కార్యక్రమంలో బ్యాంక్ మేనేజర్ ప్రసాద్రావు, ఫీల్డ్ ఆఫీసర్ రామాంజనేయ నాయక్, అసిస్టెంట్ మేనేజర్ రాజమ్మ, మస్తాన్లు పాల్గొన్నారు.



సిబ్బందికి సూచనలు ఇస్తున్న ఛైర్మన్ వెంకటరెడ్డి

కడప జిల్లాలోని వివిధ రైల్వేస్టేషన్ల ఫోన్ నెంబర్లు

రైల్వేస్టేషన్ పేరు	ఫోన్ నెంబర్
కడప 08562	- 242131
కమలాపురం 08563	- 274223
ఎర్రగుంట్ల 08563	- 275132 273127
ముద్దనూరు08560	- 278253
కొండాపురం 08560	- 274234
రాజంపేట 08655	- 240203
రైల్వేకోడూరు 08566	- 244023
నందలూరు 08565	- 243023
ఒంటిమిట్ట 08589	- 274181
పుల్లంపేట08566	- 257112



బంగారం వెండి

ప్రొద్దుటూరు

	4న– ముగింపు	క్రితం
బంగారం (24 క్యా) :	30,500	30,400
ఆర్నమెంట్ :	28,100	28,000
వెండి (కిలో) :	40,500	40,200

వాతావరణం

నైఎస్ఆర్ జిల్లా వాతావరణం

గరిష్ఠం	కనిష్ఠం
32	17

అత్యవసర సేవలకు 108

9 మద్యం బాటిళ్లు స్వాధీనం

ప్రజాశక్తి - సిద్దవటం

నందలూరు మండలంలో బుధవారం రాత్రి దాడులు నిర్వహించి 9 మద్యం బాటిళ్లతో సహా ఇద్దరిని అదుపులోకి తీసుకొన్నామని ఎక్సైజ్ ప్రొహిబిషన్ సిఐ విశ్వేశ్వరరావు తెలిపారు. గురువారం మండల ఎక్సైజ్ ప్రొహిబిషన్ పరిధిలోని నందలూరు మండలం చింతకాయలపల్లె లో కొంతమంది అందించిన సమాచారం మేరకు ఎన్ఫోర్స్మెంట్ అధికారులతో కలిసి సంయుక్తంగా దాడులు నిర్వహించామన్నారు. ఈ దాడుల్లో నారాయణ వద్ద అక్రమంగా రెండు లీటర్లు నాటుసారా, సుబ్బరాయుడు వద్ద 9 మద్యం సీసాలు లభ్యం కాగా వాటిని స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. పట్టుబడిన ఇరువురిని కోర్టులో హాజరుపరచగా జడ్జి రిమాండ్కు హాజరుపరిచారని సిఐ తెలిపారు.



ప్రమాదంలో మృతి చెందిన లక్షుమయ్య

ప్రమాదంలో యువకుడు మృతి

ప్రజాశక్తి-మైదుకూరు

మైదుకూరు మండలం తిప్పిరెడ్డిపల్లె ఎస్సీ కాలనీ వద్ద ట్రాక్టర్ బోల్తా పడి లక్షుమయ్య (17) మ తి చెందాడు. మరొకరు ఖాశీంఖాన్కు గాయాలయ్యాయి. మైదుకూరు అర్బన్ ఎస్సై రామకృష్ణ కథనం మేరకు వ్యవసాయ పనుల నిమిత్తం చెందిన కైపు లక్ష్మయ్య తన స్నేహితుడు ఖాసిరామ్ పొలంలోకి వెళ్లి వ్యవసాయ పనులు ముగించుకొని తిరిగి ఇంటికి వస్తున్న సమయంలో, తాగునీటి కోసం తవ్విన శిథిలమైన బావి పిచ్చి మొక్కలతో అల్లుకుపోయి కనబడకుండా ఉండడంతో గమనించకుండా రావడంతో ట్రాక్టరు బావి గుంతలో పడింది. ఈ ప్రమాదంలో లక్ష్మయ్య అక్కడిక్కడే మృతి చెందారు. విషయం తెలుసుకున్న మైదుకూరు పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

గిరిజన కాలనీలో తిథి భోజనం

ప్రజాశక్తి - చిట్వేలి

నగిరిపాడు పంచాయతీ గిరిజన కాలనీలో వాసవి సహృదయ సేవా ట్రస్టు రాజాశరత్బాబు ఆధ్వర్యంలో గిరిజన కాలనీలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలోని, అంగన్వాడీ కేంద్ర విద్యార్థులకు తిథి భోజనం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అందరిలోను సేవా దృక్పథం కలిగి ఉండాలన్నారు. అభివృద్ధిలో వెనుకబడి ఉన్న గిరిజన కాలనీ పాఠశాలలో వారికి సాయం చేయడానికి అన్ని విధాల ముందుంటామని అన్నారు. అందులో భాగంగా గురువారం పాఠశాలలోని విద్యార్థులకు రుచికరమైన భోజనాన్ని అందించామని తెలియజేశారు. భవిష్యత్తులో మరెన్ని కార్యక్రమాలు చేస్తామని చెప్పారు. పేదలకు సేవ చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని గుర్తు చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కె.శివయ్య, వెంకటేశ్వర్లు, వెంకటసుబ్బయ్య, చంద్రశేఖర్, ట్రస్టు సభ్యులు యక్కల రవికాంత్, యశ్వంత్, జగదీష్, నానిలు పాల్గొన్నారు.



విద్యార్థులకు భోజనాన్ని అందించిన ట్రస్టు సభ్యులు

మొదటి పేజీ తరువాయి

బిఆర్‌జిఎఫ్‌పై ఆశలు

కూడిన ప్రణాళికల్ని తయారు చేసినట్లు సమాచారం. ఢిల్లీ వర్క్ షాపునకు జాయింట్ కలెక్టర్ ప్రతిపాదనలతో వెళ్లినట్లు సమాచారం. కేంద్రం వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి ఐదేళ్లపాటు ఏటా రూ.50 కోట్ల నుంచి రూ.100 కోట్ల చొప్పున విడుదల చేయనున్నట్లు తెలుస్తోంది.

జిల్లాలో తక్కువ వర్షపాతం, తాగునీటి లభ్యత, కరువు నెలల గణన, పంట నష్టం, భూగర్భజలాల తగ్గుదల, సామాజిక ఆర్థిక వెనుకబాటుతనం, తరుచుగా భూ వాతావరణ స్థితి దెబ్బతినడం, అధిక ఉష్ణోగ్రత నమోదు కావడం, నరేగా అమలు తీరు, వలసలు, వేతనం తగ్గుదల, వర్షపాతం తగ్గుదల, పెట్టుబడుల కొరత, పరిశ్రమలకు నీటి సరఫరా, రవాణా, మార్కెటింగ్, అక్షరాస్యత, డెయిరీ కొరత వంటి కారణాల ఆధారంగా ప్రతిపాదనలను సిద్ధం చేసింది. వ్యవసాయం, అనుబంధ రంగాలు, సర్వీస్ విభాగంలో టూరిజం, పారిశ్రామిక విభాగంలో సిమెంటు పరిశ్రమలు, ఎకనామిక్ సెక్టార్‌లో ఖనిజాధార లోహాల లభ్యత, పరిశ్రమల ఏర్పాటుకు అనువైన ప్రదేశం, సామాజిక సెక్టార్‌లో జిల్లాలో సెక్స్ రేషియో 985, పిల్లల సెక్స్‌రేషియో 918, అక్షరాస్యత 67.3, మహిళా అక్షరాస్యత 56.77 శాతం, ఎల్‌పిసిడి 47.32 నీటిలభ్యత, అంగన్వాడీ భవనాల నిర్మాణం, ఆధార్, రేషన్‌కార్డు లభ్యత, ఇన్‌ఫ్రా సెక్టార్‌లోని రహ దారుల అనుసంధానం, పొరుగు రాష్ట్రాలు, జిల్లాలతో పశువుల లభ్యత, వాటి అవసరాల లభ్యతను పరిశీలించి ప్రతిపాదనలను సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. కేంద్ర పారామీటర్లను పరిశీలిస్తే రాష్ట్రంలో కడప జిల్లా ఆఖరు వరుసలో నిలుస్తోంది. బిఆర్‌జిఎఫ్ నిధులు ఏమేరకు లభ్య మవుతాయో వేచిచూడాల్సి ఉంది.

వెబ్‌సైట్‌లో సీనియారిటీ జాబితా

ప్రజాశక్తి - కడపఅర్బన్

జిల్లాలో పనిచేస్తున్న ప్రధానోపాధ్యాయులు మండల విద్యాధికారుల సీనియారిటీ జాబితాను www.kadapadeo.in వెబ్‌సైట్‌లో ఉంచినట్లు డిఇఒ పి.శైలజ ఒక ప్రకటనలో తెలిపారు. జాబితాపై అభ్యంతరాలు ఉంటే ఈ నెల 5,6వ తేదీల్లో ఉదయం పది నుంచి సాయంత్రం ఆరు గంటల లోపు స్వీకరిస్తామని పేర్కొన్నారు. అభ్యంతరాలు ఉన్న అభ్యర్థులు సంబంధిత పత్రలను సర్వీస్ రిజిష్టరు వెంట తీసుకురావాలని తెలిపారు. గడువు తరువాత వచ్చినటువంటి అభ్యంతరాలను స్వీకరించమని పేర్కొన్నారు.

ఆలయ భూములకు టెండర్లు

ప్రజాశక్తి ఒంటమిట్ట

శ్రీకోదండరామస్వామివారి ఆలయానికి చెందిన 14.27 ఎకరాల వ్యవసాయ భూమికి ఈ నెల 10వ తేదీన టెండర్లు నిర్వహిస్తున్నట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారి ఒక ప్రకటనలో తెలిపారు. టెండరు ఫారములు కావలసినవారు రూ.200 తిరుమల తిరుపతి దేవస్థానం, తిరుపతి పేరున ఏదేని జాతీయ బ్యాంకు నుండి డిడి సమర్పించాలన్నారు. శ్రీకోదండరామస్వామివారి ఆలయ అధికారుల నుంచి 9వ తేదీ సాయంత్రం 5 గంటలకు లోపు పొందవచ్చును. మిగిలిన వివరములు, షరతులు వేలంలో తెలియజేస్తామని పేర్కొన్నారు. వేలం ఒంటిమిట్ట శ్రీకోదండ రామస్వామి ఆలయ ఆవరణంలో నిర్వహిస్తామని తెలిపారు.

నేడు ఇంటర్వ్యూలు

ప్రజాశక్తి - కడపఅర్బన్

జిల్లా ఉపాధి కల్పనాధికారి కార్యాలయంలో ఈనెల 5న సేల్స్ రెప్రజెంటేటివ్ ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు అధికారి ఎన్.రామమోహన్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10.30గంటలకు వినూత్న ఫర్టిలైజర్స్ కంపెనీ ప్రయివేట్ లిమిటెడ్ వారు హాజరవుతారని పేర్కొన్నారు. 19 నుంచి 30 సంవత్సరాల లోపు వయసు ఉన్నవారు హాజరు కావాలని తెలిపారు. పది పాస్, ఫెయిల్/ ఏదైనా డిగ్రీ ఉన్నవారు అర్హులని పేర్కొన్నారు.

పొరపాటు చేస్తే తిరుగుబాటు చేయండి

ఇండ్ల పట్టాల పంపిణీలో మంత్రి ఆదినారాయణరెడ్డి



ఇంటి పట్టాను పంపిణీ చేస్తున్న మంత్రి ఆది నారాయణరెడ్డి

ప్రజాశక్తి - జమ్మలమడుగు

అధికారులు గానీ నాయకులు గానీ పొరపాటు చేస్తే ప్రజలు తిరగుబాటు చేయాలని మార్కెటింగ్ శాఖా మంత్రి ఆదినారాయణరెడ్డి అన్నారు. గురువారం సాయంత్రం స్థానిక ఆర్‌డిఒ కార్యాలయ సభా భవనంలో ఆర్‌డిఒ నాగన్న అధ్యక్షతన జమ్మలమడుగులో అర్హులైన వారికి ఇండ్ల స్థలాల పట్టాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన మంత్రి ఆది మాట్లాడుతూ ప్రజలు అన్నింటిలోనూ ముందంజలో ఉండాలన్నారు. శుభ్రత పాటించి మంచి వాతా వరణంలో జీవించాలన్నారు. ప్రభుత్వ పనులపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రజలు, అధికారులు, రాజకీయ నాయ కులు, పత్రికా విలేకర్లు నాలుగు స్తంభాలు లాంటివారని అందరూ బాగుంటే భవనం లాంటి సమాజం బాగుంటుందని తెలిపారు. మహిళల మీద ఆధారపడి మద్యపానానికి బానిసలు కాకుండా ఉండాలన్నారు. ప్రస్తుతం నీరు సమృద్ధిగా ఉండడంతో పంటలు ఆశాజనకంగా ఉన్నాయన్నారు. ఆయా పండుగలను ప్రతి ఒక్కరికీ బట్టి చంద్రన్న కానుకలు అందిస్తున్నారన్నారు. కరెంటు బిల్లు కూడా 50-75 యూనిట్లు కాల్చితే ఎస్‌సిలు డబ్బులు కట్టాల్సిన అవసరం లేదన్నారు. ఫిబ్రవరి 10 నుంచి 15 తేదీల్లో పెన్నానదికి నీరు వదులుతున్నామన్నారు. గ్రామ ప్రజల్లో సైతం చైతన్యం రావాలన్నారు. ఇండ్ల పట్టాలు ఇచ్చే వారందరికీ కూడా రాజీవ్‌నగర్ కాలనీలో స్థలాలు ఉంటాయన్నారు. ప్రతి ఒక్కరూ ఇంటి నిర్మాణానికి అర్జీలు పెట్టుకోవాలని సూచించారు. అనంతరం మున్సిపల్ చైర్‌పర్సన్ తాతిరెడ్డి తులసి మాట్లాడుతూ రాజీవ్‌నగర్‌కాలనీ కూడా మున్సిపాల్టి పరిధిలోకే వస్తుంది కాబట్టి స్వచ్ఛ సర్వేక్షణ్ పాటించి మరుగుదొడ్లు నిర్మించుకోవాలని తెలిపారు. చివరగా 384 ఇండ్ల పట్టాలు మంజూరు కాగా అందులో గురువారం 250 మందికి పట్టాలు అందించారు. కార్యక్రమంలో ఆర్‌డిఒ నాగన్న, తహాశీల్దార్ చంద్రశేఖర్ రెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మెన్ తాతిరెడ్డి సూర్యనారాయణరెడ్డి, ఎంపిపి అరుణ, లబ్ధిదారులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో నియంత పాలన

వైసిపి జిల్లా అధ్యక్షులు, ఎంఎల్‌ఎలు

ప్రజాశక్తి - కడప



మూతికి నల్లరిబ్బను కట్టుకుని నిరసన వ్యక్తం చేస్తున్న వైసిపి నాయకులు

రాష్ట్రంలో నియంత పాలన సాగుతోందని కడప పార్లమెంట్ నియోజవర్గం వైసిపి జిల్లా అధ్యక్షులు కె.సురేష్‌బాబు, ఎంఎల్‌ఎలు అంజాద్‌బాష, పి.రవీంద్రనాథరెడ్డి విమర్శించారు. జన్మభూమి-మా ఊరు కార్యక్రమం ప్రభుత్వ కార్యక్రమా? టిడిపి కార్యక్రమమా? అని ప్రశ్నించారు. కడప పార్లమెంట్ సభ్యులుగా వై.ఎస్. అవినాష్‌రెడ్డి బుధవారం నిర్వహించిన జన్మభూమిలో పులివెందుల నియోజవర్గం అభివృద్ధికి నిధులగితే సిఎం సమక్షంలోనే టిడిపి గూండా విజయభాస్కర్‌రెడ్డి మైకు లాగేసుకుంటారా, ప్రజలు అన్ని గమనిస్తున్నారని చంద్రబాబు నాయుడికి, టిడిపికి తప్పక బుద్ధి చెప్పే రోజులు దగ్గరపడ్డాయని హెచ్చరించారు. జన్మభూమిలో ఎంపీ అవినాస్‌రెడ్డి మాట్లాడుతున్న సమయంలో టిడిపి నాయకులు మైకు లాక్కొని అవమానించడాన్ని నిరసిస్తూ గురువారం ఉదయం వైసిపి ఆధ్వర్యంలో నల్లరిబ్బర్లు ముఖానికి కట్టుకుని వన్‌టౌన్ సమీపంలోని గాంధీ విగ్రహం వద్ద బైటాయించి నిరసన కార్యక్రమం నిర్వహించారు. మొదట గాంధీ విగ్రహానికి వైసిపి జిల్లా అధ్యక్షులు సురేష్‌బాబు, ఎంఎల్‌ఎ అంజాద్‌బాష, రవీంద్రనాథరెడ్డి పూలమాలవేసి నివాళులర్పించారు. నిరసన కార్యక్రమం అనంతరం వారు మీడియాతో మాట్లాడారు. జన్మభూమి కార్యక్రమం ప్రభుత్వ కార్యక్రమమని వేదికపై ప్రజాప్రతినిధులను కూర్చొబెట్టకుండా టిడిపి గూండాలను కూర్చొబెట్టడం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారన్నారు. రాష్ట్రంలో టిడిపి ప్రభుత్వం వచ్చిన తరువాత ప్రజాస్వామ్య పాలనకు తూట్లు పొడిచారన్నారు. బ్రిటీష్, హిట్లర్ పాలన రాష్ట్రంలో సాగుతోందన్నారు. ప్రతిపక్షం గొంతు నొక్కే విధంగా చంద్రబాబునాయుడు, టిడిపి నాయకులు వ్యవహరిస్తున్నారన్నారు. జిల్లా అధికారిగా ఉన్న కలెక్టర్‌కూడా ఎంపి అవినాష్‌రెడ్డి మాట్లాడుతున్న సమయంలో మైకు లాగేయడం సరికాదన్నారు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారని చంద్రబాబు నాయుడి నియంత పాలనకు బుద్ధి చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయన్నారు. కార్యక్రమంలో వైసిపి యువజన విభాగం నగర అధ్యక్షులు దేవిరెడ్డి ఆదిత్య, వైసిపి నగర అధ్యక్షులు సునీల్‌కుమార్, సీనియర్ నాయకులు నిత్యానంద రెడ్డి, రైతు విభాగం జిల్లా అధ్యక్షులు సంబటూరు ప్రసాద్, జిల్లా యువజన విభాగం అధ్యక్షులు చల్లా రాజశేఖర్, రాష్ట్ర నాయకులు తుమ్మలకుంట శివశంకర్, వైసిపి మహిళా నగర అధ్యక్షులు టి.పి.వెంకటసుబ్బమ్మ, ఐటివింగ్ అధ్యక్షులు టి.పి.దురా ప్రసాద్, స్టూడెంట్ విభాగం అధ్యక్షులు యాసీన్, మైనార్టీ జిల్లా అధ్యక్షులు కరీముల్లా, నగర అధ్యక్షులు షఫి, సెల్వం ఆచారి,నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

బహిరంగ మలవిసర్జనను నిషేధించండి

ప్రజాశక్తి - బ్రహ్మంగారిమఠం

బ్రహ్మంగారిమఠం నందు జిల్లా పరిషత్ బాలికల పాఠశాల విద్యార్థులు ఒడిఎఫ్ బహిరంగ మలవిసర్జనను నిషేధంపై విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ పాఠశాల నుంచి ప్రారంభమై ఎంపిడిఒ కార్యాలయం చేరుకుంది. అనంతరం బిమఠం నాలుగురోడ్ల కూడలిలో మానవహారం గా ఏర్పడి బిమఠంలో మలవిసర్జన మానండి, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుందాం, మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుకుందామని విద్యార్థులు నినాదాలు చేశారు. అనంతరం ఉపాధ్యాయులు మాట్లాడుతూ రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు మహిళల ఆత్మగౌరవం కాపాడేందుకు మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టిందని చెప్పారు. మరుగుదొడ్లు లేనివారు వెంటనే స్థానికంగా ఉండే ఉపాధి సిబ్బంది, వెలుగు, ఇతర అధికారులను సంప్రదించాలని తెలిపారు. కార్యక్రమంలో హెచ్‌ఎమ్ సిద్దయ్య, ఎల్. కొండారెడ్డి, ఉపాధ్యాయులు సుజాత, పిఇటి దేవిక పాల్గొన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు



మాట్లాడుతున్న సుధాకర్‌యాదవ్

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

ప్రజాశక్తి - మైదుకూరు

ప్రజా సంక్షేమమే తెలుగుదేశం ప్రభుత్వ ధ్యేయమని మైదుకూరు టిడిపి ఇన్‌చార్జి పుట్టా సుధాకర్‌యాదవ్ పేర్కొన్నారు. గురువారం మైదుకూరు మున్సిపాల్టి 9వార్డులో జన్మభూమి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసమే జన్మభూమి కార్యక్రమాన్ని తెలుగుదేశం ప్రభుత్వం చేపట్టిందన్నారు. మున్సిపల్ చైర్మన్ రంగ సింహ, గృహనిర్మాణ డివిజనల్ ఇంజనీర్ రామ్మోహన్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరికిగృహాలు మంజూరు చేస్తామన్నారు. 9వార్డులో కొత్తగా 6 రేషన్‌కార్డులు, 41 గృహాలను మంజూరు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో కౌన్సిలర్ భారతి దేవి, టిడిపి పట్టణాధ్యక్షుడు దాసరి బాబు, మార్కెట్ యార్డు చైర్మన్ సుధాకర్‌రెడ్డి, గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ రవీంధ్ర, శ్రీనివాసులు, రామచంద్ర, కిట్టుగాలి, సుబ్బయ్య నాయక్ పాల్గొన్నారు.

పిచ్చిగుంట్ల కులస్తుల ఆందోళన

ప్రజాశక్తి - మైదుకూరు

మైదుకూరు రాయల్ సర్కిల్‌లోని పిచ్చిగుంట్ల కులస్థులు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా జాతీయ నాయకులు నరసింహులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రేవంత్‌రెడ్డి పిచ్చిగుంట్ల కులస్తులను పేరుపెట్టి దూషించినందుకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఇందుకు నిరసనగా రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. తెలంగాణ రాష్ట్రంలోనే కాకుండా మిగిలిన 14 రాష్ట్రాల్లో కూడా తమ కులస్తులు ఉన్నారని తెలిపారు. కార్యక్రమంలో కడప జిల్లా నాయకులు సుంకర మధుసూదన్, జాతీయ నాయకులు నాగమణి, బండారు ఆంజనేయులు, బిసి నాయకులు పెంచలయ్య, గురువారెడ్డి పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోండి

ప్రజాశక్తి - యర్రగుంట్ల

ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ విజయసింహారెడ్డి చెప్పారు. పట్టణంలోని కడపరోడ్డులోని కొట్టంబడిలో గురువారం జన్మభూమి మాఊరు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా 7,8 వార్డులకు చెందిన గర్భిణులకు సీమంతాలు నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ముసలయ్య, కౌన్సిలర్ సూర్యనారాయణరెడ్డి పాల్గొన్నారు. మండలంలోని వలసపల్లె గ్రామంలో తహశీల్దార్ మహేశ్వర్‌రెడ్డి ఆద్వర్యంలో నిడిజివ్వి గ్రామంలో స్పెషల్ ఆఫీసర్ మధుసూదన్‌రెడ్డి, ఎంపిడిఓ శివకుమారి ఆధ్వర్యంలో జన్మభూమి-మాఊరు కార్యక్రమం నిర్వహించారు. డి.టి అలీఖాన్, ఎపిఎం అపర్ణ, వైద్యాధికారి పాల్గొన్నారు.

10న ఆలయ భూములకు టెండర్లు

ప్రజాశక్తి ఒంటమిట్ట

శ్రీకోదండరామస్వామివారి ఆలయానికి చెందిన 14.27 ఎకరాల వ్యవసాయ భూమికి ఈ నెల 10వ తేదీన టెండర్లు నిర్వహిస్తున్నట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారి ఒక ప్రకటనలో తెలిపారు. టెండరు ఫారములు కావలసినవారు రూ.200 తిరుమల తిరుపతి దేవస్థానం, తిరుపతి పేరున ఏదేని జాతీయ బ్యాంకు నుండి డిడి సమర్పించాలన్నారు. శ్రీకోదండరామస్వామివారి ఆలయ అధికారుల నుంచి 9వ తేదీ సాయంత్రం 5 గంటలకు లోపు పొందవచ్చును. మిగిలిన వివరములు, షరతులు వేలంలో తెలియజేస్తామని పేర్కొన్నారు. వేలం ఒంటిమిట్ట శ్రీకోదండ రామస్వామి ఆలయ ఆవరణంలో నిర్వహిస్తామని తెలిపారు.

విద్యతోనే ఉన్నత స్థాయి : జడ్జి



కార్యక్రమంలో మాట్లాడుతున్న జడ్జి శ్రీనివాస్

ప్రజాశక్తి - కడపఅర్బన్

విద్యతోనే ఉన్నతస్థాయి లభిస్తుందని జిల్లా ప్రధాన జడ్జి శ్రీనివాస్ అన్నారు. గురువారం పాతకడప దళితవాడ ప్రభుత్వ పాఠశాలలో ఏకలవ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో, జరుగుకు నాని సహకారంతో విద్యార్థులకు స్కూల్ బ్యాగ్‌లు పంపిణీ చేశారు. ముఖ్య అతిథిగా హాజరైన జడ్జి మాట్లాడుతూ విద్యార్థులు ఐక్యంగా,స్నేహభావంతో కలిసిమెలిసి ఉండాలని పిలుపు నిచ్చారు. దళితుల్లో ఎంతో మంది మేధావులు జన్మించారని పేర్కొన్నారు. తల్లిదండ్రులు ఆడపిల్లలను తక్కువగా చూడవద్దని సూచించారు. ఆడపిల్లలు ఎవరికీ తీసిపోరని తెలిపారు. అడ, మగ అనే తేడాలేకుండా అందరిని సమానంగా చూడాలన్నారు. ఆడపిలల్లని తెలియగానే గర్భంలోనే చంపేయడం నేరమని పేర్కొన్నారు. ఆడపిల్లలకు ఆస్తిలో హక్కు ఉందని, దీనిని చట్టంగా చేశారని తెలిపారు. విద్యార్థులకు స్కూల్ బ్యాగ్‌లు పంపిణీ చేయడం హర్షనీయని చెప్పారు. ఫౌండేషన్ మేనేజర్ శ్రీనివాసప్రసాదరావు మాట్లాడుతూ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎన్నో కార్యక్రమాలు చేస్తునామని పేర్కొన్నారు. విద్య, ఆరోగ్యం, రైతులకు సలహాలు, సూచనలు, ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల్లో బాగాచదివే విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందజేస్తున్నామన్నారు. అమ్మాయిల డ్రాపౌట్స్ తగ్గేందుకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో జరుగు నాని, లీగల్‌సెల్ అధికారి విష్ణుప్రసాద్‌రెడ్డి, పాఠశాల హెచ్ఎం అబ్బిరెడ్డి, కో-ఆర్డినేటర్లు, ట్యూటర్లు రేణుక, సుభాషిణి, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పథకాలపై అవగాహన అవసరం

ప్రిన్సిపల్ సోదుం రజనీకాంత్‌రెడ్డి

ప్రజాశక్తి - కడప

పేదలకు ప్రభుత్వం కల్పించే సంక్షేమ పథకాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి వాటిని సద్వినియోగం చేసుకోవాలని సెయింట్ జోసఫ్స్ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సోదుం రజనీకాంత్‌రెడ్డి, కరస్పాండెంట్ బాలాస్వామిరెడ్డి పేర్కొన్నారు. కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో గురువారం జన్మభూమి కార్యక్రమంలో భాగంగా నగరంలోని పేదల కాలనీల్లో ప్రభుత్వ పథకాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన అవగాహన ర్యాలీని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ,ఎస్టీ, బిసి, మైనార్టీ వర్గాలకు చెందిన పేదలు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని ముందుకు పోవాలని సూచించారు. ఈ సందర్భంగా పేదలకు ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.



అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

అంధుల వెలుగు రేఖ బ్రెయిలీ



సమావేశంలో మాట్లాడుతున్న ఎడి వాణి

ప్రజాశక్తి - కడపఅర్బన్

అంధుల వెలుగు రేఖ లూయిస్ బ్రెయిలీ అని వికలాంగుల సంక్షేమశాఖ ఎడి డి.వాణి అన్నారు. గురువారం లూయిస్ బ్రెయిలీ జయంతిని పురస్కరించుకొని వికలాంగు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్‌లోని డిఆర్‌డిఎ హాలులో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బ్రెయిలీ లిపి ద్వారా అంధులు విద్యావంతులవుతున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం బ్యాక్‌లాగ్ పోస్టులు భర్తీ చేస్తూ వారికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తుందని చెప్పారు. అంధుల సమస్య పరిష్కారాకి కృషి చేస్తామని తెలిపారు. అంధుల పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, నాయకులు పాల్గొన్నారు.

లూయిస్ బ్రెయిలీ 209 జయంతిని పురస్కరించుకొని ఆర్తీ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు అంధ విద్యార్థులతో మమేకమయ్యారు. గురువారం ఆర్తీ-విజయ్ ఫౌండేషన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉమెన్ ఎడ్యుకేషన్ ప్రాజెక్టు తరపున అంధుల పాఠశాలకు విద్యార్థులు చేరుకున్నారు. అంధ విద్యార్థులు ఎలా చదువుతారు, ఎలా ఆడతారు అన్న విషయాలను వారు తెలుసుకున్నారు. బ్రెయిలీ లిపి ఎలా రాయాలి, చదవాలి అనే విషయాలను తెలుసుకుని విద్యార్థులు సంభ్రమాశ్చర్యాలకు లోనయ్యారు. అంధ విద్యార్థులకు మిఠాయిలు పంచిపెట్టారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అంధుల ప్రపంచానికి వెలుగు ప్రదాత లూయిస్ బ్రెయిలీ అని ఆంధ్రప్రదేశ్ ఫొటో, వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు చంద్రారెడ్డి అన్నారు. గురువారం అంధుల పాఠశాలలోని బ్రెయిలీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంధులమని వెనుకడుగు వేయవద్దన్నారు. విద్యలో రాణించి ప్రభుత్వ ఉద్యోగం పొందాలని పిలుపు నిచ్చారు. అంధులకు కావాల్సిన సహాయ సహకారాలు అందిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆర్‌ఆర్ అసోసియేషన్ నాయకులు కరీముల్లా, పాఠశాల హెచ్ఎం నాగయ్య, రమణమ్మ, ఈశ్వరమ్మ, అశ్వనీ, లక్ష్మీ, ఎన్‌సిసి విద్యార్థులు రెహమాన్, రమణ, మణి, నాగేంద్ర, కరీంబాబా పాల్గొన్నారు.

దేశరక్షణలో యువతే కీలకం : జెసి-2

ప్రజాశక్తి - కడపఅర్బన్

దేశ రక్షణలో యువత పాత్రకీలకమని జెసి-2 శివారెడ్డి అన్నారు. గురువారం నగరంలోని మున్సిపల్ స్టేడియంలో ప్రభుత్వ ఆదేశాలమేరకు డిఆర్ఒ గుంటూరు ఆధ్వర్యంలో ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీ నిర్వహిస్తున్నారు. ర్యాలీలో చిత్తూరు, కడప జిల్లా అభ్యర్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ర్యాలీని జిల్లాల వారీగా నిర్వహించడం వల్ల సమస్యలు లేకుండా పోయాయని చెప్పారు. అభ్యర్థులకు అవసరమైన అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. 4,500 మందికిపైగా యువత ఇందులో పాల్గొన్నారని తెలిపారు. ర్యాలీలో ఫిజికల్ ఫిట్‌నెస్ పరీక్షలు డాక్యుమెంట్, పరుగు పందెం నిర్వహించారన్నారు. కార్యక్రమంలో స్టెప్ సిఇఒ మమత, సైనిక్ వెల్ఫేర్ అధికారి రామచంద్రారెడ్డి, పోలీస్, మెడికల్, మున్సిపల్, విద్యుత్, విద్యాశాఖ సిబ్బంది పాల్గొన్నారు.



ఆర్మీ ఎంపికలు పరిశీలిస్తున్న జెసి-2 శివారెడ్డి



పరీక్షలు చేయించుకుంటున్న ఎంఎల్ఎ

పేదలకు వరం ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి - కడపఅర్బన్

పేదలకు వరం ఉచిత వైద్య శిబిరమని ఎంఎల్ఎ అంజద్‌బాష అన్నారు. గురువారం పాలెం పాపయ్య వీధిలోని యాసియా ఫిజియోథెరపి కేర్‌లో జనవికాస్ సేవాసమితి, యాపియా కేర్ సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత ఎముకుల సాంద్రత పరీక్షలు నిర్వహించారు. వైద్య శిబిరాన్ని ఎంఎల్ఎ ప్రారంభించారు. మొదట ఆయనే ఎముకుల సాంద్రత పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎముకలలో ఉన్న కాల్షియం తెలుసుకునేందుకు ఈ పరీక్షలు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. ఈ పరీక్షలకు రూ.2వేలు ఖర్చు వస్తుందని తెలిపారు. వైద్య శిబిరంలో ఉచితంగా చేయడం అభినందనీయని చెప్పారు. ఇలాంటి కార్యక్రమాలు పేదలకు ఎంతో అవసరమన్నారు. ఉచితంగా మందులు ఇవ్వడం హర్షనీయని పేర్కొన్నారు.

కార్యకర్తను ఆదుకుంటాం

ప్రజాశక్తి - కడపఅర్బన్

జిల్లా తెలుగుదేశం పార్టీకి 25 సంవత్సరాలుగా పనిచేస్తూ ఆనారోగ్యంతో బాధపడుతున్న కత్తి శ్రీను ఆదుకుంటామని నగర అధ్యక్షులు జిలానీ బాష అన్నారు. గురువారం శ్రీను స్వగృహానికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ కార్యకర్తల శ్రీను ఆనారోగ్య విషయాన్ని జిల్లా అధ్యక్షులు రెడ్డెప్పగారి శ్రీనివాసరెడ్డి ద్వారా జాతీయ అధ్యక్షులు, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకువెళతామని పేర్కొన్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. పరామర్శించిన వారిలో టిడిపి క్రిస్టియన్ మైనార్టీ సెల్ జిల్లా నాయకులు సి.హెచ్.విజయబాబు, రాష్ట్ర నాయకులు వరప్రసాద్, విజయ్‌కుమార్ ఉన్నారు.

ప్రచార కార్యదర్శిగా ఆదినారాయణ

ప్రజాశక్తి - కడపఅర్బన్

బిసి సంక్షేమ సంఘం జిల్లా ప్రచార కార్యదర్శిగా పట్టుపోగుల ఆదినారాయణను నియమిస్తూ జిల్లా బి.సి సంక్షేమ సంఘం అధ్యక్షులు లింగమూర్తి నియామక పత్రాలు అందజేశారు. గురువారం సంఘం కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో వారు మాట్లాడారు. తనపై నమ్మకంతో ఏకగ్రీవంగా ఎన్నుకున్న వారికి కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలో బిసిలు ఎదుర్కొంటున్న సమస్య పరిష్కారానికి పోరాటాలు నిర్వహిస్తామని చెప్పారు. బిసిలకు న్యాయం జరిగిలే కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చేలో రవి, జిల్లా కోశాధికారి సుబ్బరాయుడు పాల్గొన్నారు.



నియామక పత్రం అందజేస్తున్న నాయకులు

చిత్రలేఖనంలో చిచ్చర పిడుగులు





సృజనాత్మకతను ప్రదర్శిస్తున్న చిన్నారులు - రవీంద్రనగర్ పాఠశాల విద్యార్థుల ప్రతిభ

నిత్యం పుస్తకాలతో కుస్తీ పట్టడమేగాక ఖాళీ సమయాల్లో తమ చిట్టి చేతులతో అద్భుతమైన చిత్రాలు గీయడం నేర్చుకున్నారు. చిత్రలేఖనంలో రాణిస్తూ పలువురి ప్రశంసలు పొందుతున్నారు. ఆకర్షణీయమైన బొమ్మలు వేస్తూ అందరి మన్ననలను అందుకుంటున్నారు. చదువుతో పాటు ఆటలు, పాటలు, చిత్రలేఖనంపై ప్రత్యేక శిక్షణతో ఆసక్తి చూపుతున్నారు. ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అందుతున్నా ప్రయివేటు పాఠశాలల వైపు మొగ్గు చూపుతున్న తరుణంలో తమకు ఎంతో ఇష్టమైన బొమ్మలను గీస్తున్నారు మండలంలోని రవీంద్రనగర్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు. చిన్న వయసులోనే పలు ఆసక్తికరమైన బొమ్మలు గీస్తున్నారు. పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు సుధామణి, ఉపాధ్యాయుడు రామాంజినేయులు విద్యార్థులకు దగ్గరుండి ప్రోత్సహిస్తున్నారు. చదువులోనూ విద్యార్థులను మెరికలుగా తయారు చేస్తున్నారు. చిన్నారుల వేసిన చిత్రాలు, వారి అభిప్రాయాలు తెలుసుకుందాం.

ప్రజాశక్తి - లక్కిరెడ్డిపల్లె

ఇప్పటికే ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఉన్నత స్థానాలలో ఉన్నారని చాలా మంది చెబుతుంటారు. చిన్న వయసులోనే వారు ఏ మాత్రం కార్పొరేట్ స్థాయికి తగ్గకుండా చదువుతోపాటు ఆటలు, చిత్రలేఖనంపై ప్రతిభ చూపుతున్నారు. విద్యార్థులకు రామాంజినేయులు అనే ఉపాధ్యాయుడు చిత్రలేఖనంపై శిక్షణ ఇస్తున్నారు. దేవుళ్ళు, చరిత్రాత్మక కట్టడాలు, ప్రముఖుల చిత్రాలు వేస్తున్నారు. ఇటీవల చిత్రలేఖనం పోటీలలో పాల్గొని మొదటి బహుమతి సాధించారు. భవిష్యత్తులో ఉత్తమ విద్యార్థులుగా తీర్చి దిద్ది జాతీయ స్థాయిలో రాణించేలా శ్రద్ధ తీసుకుంటున్నామని ఉపాధ్యాయులు చెబుతున్నారు..

చిత్రలేఖనంతో ఏకాగ్రత



సుమారు 20 మందికి పైగా చిత్రలేఖనం నేర్చుకొం టున్నారు. ఇతర కళలపై ఆసక్తి ఉన్న విద్యార్థులను ప్రోత్సహి స్తున్నాం.

-రామాంజినేయులు, ఉపాధ్యాయుడు .



చిత్రలేకణంలో శిక్షణ ఇస్తున్న ఉపాధ్యాయుడు రామాంజినేయులు

బొమ్మలు గీయడం ఇష్టం



చిన్నప్పటి నుంచి బొమ్మలు గీయడం అంటే చాలా ఇష్టం. చిత్రం గీసేటప్పుడు మనసులో ఊహించుకొని బొమ్మ గీస్తాను. గ్రంథాలయ వారోత్సవాలలో బహుమతి గెలుచుకొన్నాను.

-దండే రమణ, 5వ తరగతి, రవీంద్రనగర్ పాఠశాల.

దేవుళ్ల బొమ్మలు వేస్తా



దేవుళ్ల బొమ్మలు వేయడం చాలా ఆసక్తి. శ్రీకృష్ణుడు, ఆంజినేయ స్వామి, శివలింగం తదితర దేవుళ్ల చిత్రాలు వేస్తాను. దీని వల్ల దైవభక్తిచింతన పెరగుతుంది.

-సోమశేఖర్, 5వ తరగతి, రవీంద్రనగర్ పాఠశాల.

మా సార్ చక్కగా నేర్పుతారు



మా సార్ రామాంజినేయులు ఒక క్లాస్‌లో చిత్రలేఖనం నేర్పుతున్నారు. దాదాపు 20 మంది విద్యార్థులు చిత్రాలు గీస్తుంటారు. సృజనాత్మక శక్తి వెలికి తీయడం సంతోషంగా ఉంది.

-చందుప్రియ, 5వ తరగతి రవీంద్రనగర్ పాఠశాల.

చూస్తే ఇట్టే గీస్తా



ఏదైనా బొమ్మను చూస్తే ఇట్టే గీస్తా. పల్లె టూర్ల చిత్రాలు, వ్యవ సాయ దారుల చిత్రాలు, జంతువుల బొమ్మలు గీస్తాను. ఉపాధ్యాయులు మమల్ని ప్రోత్సహిస్తు న్నారు.

-దండే రజిత, 5వ తరగతి, రవీంద్రనగర్ పాఠశాల.

17 నుంచి దేవునికడపలో బ్రహ్మోత్సవాలు

ప్రజాశక్తి - కడపఅర్బన్

తిరుమల తొలిగడప దేవునికడప శ్రీ లక్ష్మీవేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు ఈ నెల 17 నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ ఉత్సవాలు 27 వరకు కొనసాగుతాయి. 17న సాయంత్రం అంకురార్పణతో బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్నాయి. 18న ఉదయం ధ్వజారోహణం, రాత్రి చంద్రప్రభ వాహనం, 19న సూర్యప్రభవాహనం, పెద్దశేష వాహనం, 20న చిన్నశేష వాహనం, సింహ వాహనం, 21న కల్పవృక్ష వాహనం, హనుమంత వాహనం, 22న ముత్యపుపందిరి వాహనం, గరుడ వాహనం, 23న కళ్యాణోత్సవం, గజ వాహనం, 24న రథోత్సవం, ధూళి ఉత్సవం, 25న సర్వభూపాల వాహనం, అశ్వవాహనం, 26న వసంతోత్సవం, చక్రస్నాం, హంసవాహనం, ధ్వజావరోహణం, 27న స్నపనతిరుమంజనం, పుష్పయాగం నిర్వ హించ నున్నారు. ఈ సందర్భ ంగా టిటిడి హిందూ ధర్మప్రచార పరిషత్, అన్న మాచార్య ప్రాజెక్ట ఆధ్వర్యంలో ప్రతిరోజు హరికథలు, సంగీత కచేరీలు, ఇతర ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు.



ప్రజాశక్తి
www.prajasakti.com
కడప
శుక్రవారం 5
జనవరి 2018

'ఆస్తమా'నం అవస్థే..!

శ్వాస, ఊపరితిత్తుల సమస్యలతో సతమతం
జన్యు, వాతావరణం, ఆహారంతో వచ్చే అవకాశం
జాగ్రత్తలు పాటిస్తే మేలు..

ప్రజాశక్తి- కడప అర్బన్

ప్రతి ఒక్కరూ ఏదో ఒక సమయంలో జలుబు బారిన పడుతుంటారు. చిన్నపిల్లల్లో ఈ సమస్య ఎక్కువ. జలుబు ఏ కారణాల వల్ల వచ్చిందనే అంశం చాలా ముఖ్యం. ఎందుకంటే అలర్జీ వల్ల వచ్చే జలుబును నిర్లక్ష్యం చేస్తే ఆస్తమాకు దారి తీసే అవకాశముంది. దీనికి తోడూ సైనస్, గొంతు, ఊపిరితిత్తుల అలర్జీలు రావడం సాధారణం. చలికాలంలో వాతావరణం చల్లగా ఉండడం వల్ల అలర్జీ వస్తుందని చాలా మంది భావిస్తుంటారు. ఇది నిజం కాదని వైద్యులు పేర్కొంటున్నారు. చలికాలంలో వాతావరణ కాలుష్యం ఎక్కవ సమయం ఉంటుంది. జనసాంద్రత ఎక్కువగా ఉన్నప్పుడు సాధారణంగానే వైరల్ ఇన్‌ఫెక్షన్ ఉంటాయి. ఇది చలికాలంలనే ఎక్కువగా వ్యాపిస్తాయి. ఈ కారణాల వల్ల చలికాలంలో అలర్జీ, ఆస్తమా సమస్యలు ఎకర్కువగా వస్తుంటాయి. చాలా మంది యాంటీ బయోటిక్ మందులు వాడుతున్నారు. దీని వల్ల వ్యాధి తగ్గకపోగా వయస్సు పెరిగుతున్న కొద్దీ ఆస్తామా పెరుగుతంది.



ఆస్తమా.. దీర్ఘకాలిక వ్యాధి. ఇది జన్యుపరంగా, వాతావరణంలోని మార్పులు, సరైన పోషకాహారం తీసుకోకపోవడం వల్ల వచ్చే అవకాశముందని వైద్య నిపుణులు చెబుతున్నారు. ఇది ఏ రకమైన జన్యులోపం వల్ల సంక్రమిస్తుందో శాస్త్రవేత్తలు కనుగొనలేదు. దీనికి తోడూ రకరకాల అలర్జీలు కూడా వస్తాయి. శుభ్రమైన పరిసరాల్లో పెరిగే పిల్లలతో పోల్చితే దుమ్మూ, ధూళి ఉన్న వాతావరణ పరిస్థితుల్లో పెరిగే పిల్లల్లో రోగనిరోధక శక్తి తక్కువగా ఉండి అలర్జీ , ఆస్తమాకు దారి తీస్తాయి. ముఖ్యంగా ఇంట్లో ఉండే బెడ్, కార్పెట్, దిండు, నేలపై దుమ్మ అధికగా ఉండి అలర్జీ, ఆస్తమా ఎక్కువవుతాయి. గర్భిణులు సిగరేట్ పొగ పీల్చుకోవడం, చిన్నతనంలో సిగరేట్ పొగకు దగ్గరగా పెరగడం వల్ల చిన్న పిల్లలు ఆస్తమా దారిన పడే ప్రమాదముంది. అలాగే ఆహారంలో మార్పులు, వృత్తిపరంగా రసాయనాలకు, దుమ్ము, ఇతర గాలులకు దగ్గరగా పని చేయడం వల్ల ఆస్తామా వచ్చే అవకాశముందని, కొన్ని జాగ్రత్తలు తీసుకుంటే వ్యాధి బారి నుంచి ఉపసమనం పొందవచ్చని వైద్యులు సూచిస్తున్నారు.

అలర్జిక్ రైనైటీస్..

గొంతులో అలర్జీ, పొడి దగ్గు ఉంటుంది. కళ్ల నుంచి నీరు, చెవుల నుంచి శబ్దాలు, చాలా కాలం ఎక్కువ కావడం వంటి లక్షణాలు.. అలర్జిక్ రైనైటీస్ ఉండే వారికి ఆస్తమా చెకప్ అవసరం. ప్రాథమిక దశలో అలర్జిక్ రైనైటీస్‌కు చికిత్స తీసుకుంటే ఆస్తమా బారిన పడకుండా కాపాడవచ్చు.

వీటికి దూరంగా ఉండాలి...

- చల్లటి నీరు, కూల్‌డ్రింక్స్, ఐస్‌క్రీమ్ లాంటివి పిల్లలకు ఇవ్వకూడదు
- ఫర్ఫ్యూమ్స్, మస్కిటో రిపెల్లెంట్స్ ఇంట్లో ఎక్కువగా ఉపయోగించవద్దు
- ఉన్ని దుస్తులు, కుక్కలు, పిల్లలు ఇంట్లో తిరగకుండాచూసుకోవాలి.
- కాటన్ దుస్తులు మాత్రమే వాడాలి.
- ఇంట్లో ఎవరూ పొగతాగరాదు
- వాతావరణాన్ని శుభ్రంగా ఉంచుకోవాలి.

యుక్తవయస్సు వారిలో లక్షణాలు...

ఎక్కువగా గురకపెట్టడం, ఛాతిలో బిగుతుగా అన్పించడం, శ్వాస తగ్గుదల, దగ్గురావడం, తినడం లేదా తాగేందుకు ఇబ్బందిపడడం, శ్వాసలో సమస్యలు, అలసటగా అనిపించడం.

చికిత్స : చిన్నపిల్లల్లో ఆస్తమా బహిర్గతమైనప్పుడు టానిక్ లేదా సెల్యులైజర్ ఉపయోగించి చికిత్స చేస్తారు. సెల్యులైజర్ అనేది ఒక పరికరం. ఇది వేడి గాలిని ఉత్పత్తి చేస్తుంది. అందులో ద్రావణాల రూపంలో ఉండే మందు పోవడం ద్వారా వేడి గాలితోపాటు ఆ ముందు కూడా శిశువు శ్వాస గొట్టం ద్వారా ప్రయాణించి మందు పనిచేస్తుంది. రోజులో చాలా సార్లు ఈ పరికరాని ఉపయోగించి పది నిమినాలపాటు ఉంచి ఆస్తమాకు చికిత్స చేస్తారు.

చిన్నారుల్లో ఇలా గుర్తించాలి...

- ◆చిన్నారుల్లో ఆస్తమా ఉంటే దగ్గు అధికంగా ఉంటుంది. ఈ రకమైన దగ్గు సాధారణంగా రాత్రి లేదా ఒత్తిడికి గురైనప్పుడు వస్తుంది. దీని తీవ్రత పిల్లలు ఆడుకునేటప్పుడు, ఎక్కువగా నవ్వినప్పుడు లేదా రాత్రి సమయంలో ఎక్కువ అవుతుంది.
- ◆ శ్వాస తీసుకున్నప్పుడు లేదా వదిలినప్పుడు గురకలు లేదా శబ్ధాలు రాడం ఒక బహిర్గత లక్షణంగా చెప్పవచ్చు.
- ◆శ్వాస తీసుకోలేకపోవడం, వేగంగా తీసుకోవడం.
- ◆ ఆస్తమాకు గురైన పిల్లలు ఆటలాడే సమయంలో త్వరగా అలసటకు గురవుతారు.
- ◆ ఛాతిలో గడ్డకట్టినట్లు, ఛాతిలో గాయం వంటి లక్షణాలు ఆస్తమాగా గుర్తించాలి
- ◆ చిన్నపిల్లలు ఆస్తమాకు గురైనప్పుడు వారి కంటి కింద ఉన్న చర్మం నల్లగా మారుతుంది. ఇది చాలా అరుదుగా కనబడే లక్షణం. ఇది కొంతమందిలో కనబడుతుంది. కొంతమందిలో కనిపించదు.
- ◆చిన్నారులు తరచుగా తలనొప్పికి గురవుతుంటారు.

మందులు ఆపొద్దు...



ఆస్తమా ఉన్నవారు కొద్దిగా తగ్గగానే మందులు వాడడం మానేస్తారు. ఇది ఆరోగ్యానికి హానికరం. మందులు వేసుకోవడం ఆపడం వల్ల ఊపిరితిత్తులు, శ్వాసగొట్టాల్లో అలర్జీ కారకాల ఇన్‌ఫెక్షన్ అధికమవుతుంది. పొగతాగడం మానేయాలి. ఒక వేళ తాగే వారి పరిసరాల్లో మీరు ఉన్నా ప్రమాదమే. సెంటు, అత్తరు, పుప్పొడి రేణువులు, దుమ్ము, చల్లనిగాలి, తీవ్రమైన వాతావరణ పరిస్థితులు, గాఢమైన వాసనలు, సేవింగ్ తరువాత వాడే జెల్ లాంటి అలర్జీ కారకాలకు దూరంగా ఉండాలి. ఒత్తిడి ఉద్రేకతలకు లోనవడం వల్ల ఆస్తమా పెరుగుతుంది.



నృత్యం చేస్తున్న యువతలు



బుర్రకథ ద్వారా పథకాలపై అవగాహన కల్పిస్తున్న కళాకారులు

ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు

ప్రజాశక్తి - కడపఅర్బన్

జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో భాగంగా గురువారం నేక్‌నామ్‌ఖాన్ కళాక్షేత్రంలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అహుతులను ఆకట్టుకున్నాయి. నాగేశ్వర రావు బృందం వారు నిర్వహించిన జానపద నృత్యాలు ప్రేక్షకులను ఉర్రూతలూగించాయి. మెజీషయన్ తిరుపతి ప్రదర్శించిన ఇంద్రజాలం విద్యార్థులను రంజింప చేసింది. చేతిరుమాలుతో పావురాన్ని సృష్టించారు. ఉదరం నుంచి నోటి ద్వారా గుడ్డను బయటికీ తీశారు. తాడును పాములాగా నాట్యం చేయించారు. జయనగర్ కాలనీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు జన్మభూమి పాటపై చేసిన బృంద నృత్యం అధ్యంతం కనుల వింపుగా సాగింది. కార్యక్రమంలో డిప్యూటీ డిఇఒ జిలానీబాష, సమాచారశాఖ సహాయ సంచాలకులు అబ్దుల్ రఫిక్, అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ అధికారి సలోమి, వివిధ పాఠశాలల విద్యార్థులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.





ప్రశంసా పత్రాలతో విద్యార్థినులు



ముగ్గుల పోటీల్లో గెలుపొంది. విజేతలు

ముగ్గుల పోటీల్లో విజేతలకు బహుమతులు

ప్రజాశక్తి - వేంపల్లి

స్థానిక చైతన్య స్కూల్‌లో ఎపిజిబి, పాఠశాల ఆధ్వర్యంలో గురువారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో మహిళలు, విద్యార్థినీలు ఉల్లాసంగా పాల్గొన్నారు. 65 మంది పాల్గొన్నారు. ముఖ్య అతిథిగా ఎపిజిబి రీజనల్ మేనేజర్ పిసికె ప్రసాద్ హాజరైయ్యారు. కార్యక్రమంలో చైతన్య స్కూల్ విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో వచ్చిన వారందరినీ అలరించారు. అనంతరం ముగ్గుల పోటీలలో విజేతలకు బహుమతులు అందజేశారు. జూనియర్, సీనియర్ విభాగాలలో మొదటి బహుమతి అనూష, మాధవి, రెండవ బహుమతి మహిత, మల్లేశ్వరి, మూడవ బహుమతి శివమల్లిక, మౌనికలు గెలుచుకొన్నారు. గెలుపొందిన వారికి మేనేజర్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. పోటీలలో పాల్గొన్న వారందరికీ ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ చక్రపాణిరెడ్డి, ఎపిజిబి మేనేజర్ సుబ్బారెడ్డి, పీల్డ్ ఆపీసర్ శివకుమార్, అసిస్టెంట్ మేనేజర్ మంజుల, ఉపాధ్యాయులు, మహిళలు పాల్గొన్నారు.

మోడల్ స్కూల్‌లో ముగ్గుల పోటీలు

ప్రజాశక్తి - రాయచోటిటౌన్

సదా మీ సేవలో అనే స్వచ్ఛంధ సంస్థ ఆధ్వర్యంలో ఎపి మోడల్ స్కూల్ నందు ముగ్గుల పోటీలు జరిగాయని సంస్థ ప్రధాన కార్యదర్శి వి. విజయ్‌కుమార్ పేర్కొన్నారు. గురువారం స్థానిక మోడల్ స్కూల్‌లో విద్యార్థులు ప్రతిభ కళలను గుర్తించడానికి, వారిలో ఉల్లాసాన్ని పెంచడానికి సదా మీ సేవ అనే స్వచ్ఛంధ సంస్థ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మా సంస్థ విద్యార్థులకు, యువతకు సామాజిక మార్పు తీసుకొచ్చేందుకు ఆటల పోటీలు, రక్తదానం, శానిటేషన్, ప్రోగ్రాం, వ్యాసరచన పోటీలు కార్యక్రమాలు చేస్తుందన్నారు. విజేతలైన వారికి శుక్రవారం స్థానిక పాఠశాల నందు బహుమతులు ప్రధానం చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ కమీషనర్, ఎస్ఐలు మైనుద్దీన్, రమేష్‌బాబు, ట్రాఫిక్ ఎస్ఐ మహ్మద్‌రఫీ పాల్గొంటారన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు హేమంతాక్రిష్ణవేణి, దంత వైద్యులు సుజిత, సదా మీ సేవ సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

ఉర్దూ బాషకు ప్రోత్సాహమేదీ?

ప్రజాశక్తి - రాయచోటిటౌన్

కలికిరిలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజాసంకల్పయాత్రలో ఎస్‌టియు రాష్ట్ర మైనార్టీ కన్వీనర్ పి.సనావుల్లా ఆయనను కలిసి ఉర్దూ సమస్యలపై విన్నవించారు. ఉర్దూ బాష రాష్ట్ర రెండవ అధికార బాషగా ఉన్నప్పటికా తగిన ప్రోత్సాహం కలగడం లేదని, ఉర్దూ ఉపాధ్యాయుల కొరత ఉందని, డిఎస్‌సి నిర్వహించాలని, అంగన్‌వాడీ కేంద్రాలు ఏర్పాటు చేయాలని, బిఇడి నందు చేర్చాలని, మున్సిపల్ ఉపాధ్యాయులకు జిల్లా, అంతర్ జిల్లా బదిలీలు చేయాలని విన్నవించినట్లు తెలిపారు. సనావుల్లా మాట్లాడుతూ ఈ సమస్యల పరిష్కారినికి తాను కృషి చేస్తానని, ముస్లీం మైనార్టీల అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన అన్నారు.



జగన్‌ను కలిసిన సనావుల్లా

జన్మభూమిలో అధికారుల నిలదీత

ప్రజాశక్తి - వీరబల్లి

మండలంలోని తాటిగుంటపల్లె పంచాయతీ షికారుపాళెంలో గురువారం జరిగిన జన్మభూమిలో పిచ్చికుంటపల్లెకు చెందిన మహిళలు అధికారులపై మండిపడ్డారు. తమ గ్రామంలో 25 మంది పిల్లలు ఉన్నారని, పాఠశాలకు వెళ్లేందుకు షికారుపాళెంకు 2 కిలోమీటర్లు, తాటిగుంటపల్లెకు వెళ్లాలంటే 2 కిలోమీటర్లు దూరం ఉందని తెలిపారు. తాటిగుంటపల్లెలో ఆరు మంది పిల్లలకు ఒక టీచర్‌ను నియమించి పాఠశాలను నడిపిస్తుంటే మా ఊరిలో 25 మంది పిల్లలు ఉంటే మాకు మాత్రం పాఠశాల లేదని వారు అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. ఎన్నిమార్లు చెప్పినా తమ గోడు ఎవరూ పట్టించుకోలేదన్నారు. ఇప్పటికైనా తమ గ్రామంలో పాఠశాలను మంజూరు చేయాలని వారు కోరారు. కార్యక్రమంలో ఎంపిడిఒ జనార్ధన్‌రావు, ఎంఇఒ గిరివరదయ్య, ఎంపిపి స్వప్న, సర్పంచ్ పుష్పావతి, టిడిపి నాయకులు సంజీవరెడ్డి, తిమ్మారెడ్డి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



వీరబల్లిలో అధికారులను నిలదీస్తున్న మహిళలు

రామాపురంలో...: గ్రామాలలో అర్హులైన పేదలకు సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ ధ్యేయమని కడప ఆర్‌డిఒ దేవేంద్రారెడ్డి అన్నారు. మండలంలోని హసనాపురం గ్రామంలో సర్పంచ్ రాజారెడ్డి అధ్యక్షతన జన్మభూమి కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మన్ ఎం. రమేష్‌రెడ్డి, ప్రత్యేక అధికారి చంద్రశేఖర్‌రెడ్డి, తహశీల్దార్ దేవళానాయక్, ఎంపిడిఒ అబ్దుల్ రహీమ్, ఆర్‌డబ్ల్యూఎస్ ఎఇ ప్రతాప్‌రెడ్డి, హౌసింగ్ ఎఇ రాజశేఖర్‌రెడ్డి, అన్నిశాఖల అధికారులు, మండల టిడిపి అధ్యక్షులు శేఖర్, ఎపిఒ పెంచలయ్య పాల్గొన్నారు.

పులివెందులలో...: ప్రజా సమస్యల పరిష్కారానికే జన్మభూమి కార్యక్రమం చేపట్టారని శాసన మండలి మాజీ ఉపాధ్యక్షుడు సతీష్‌రెడ్డి పేర్కొన్నారు. పట్టణ పరిధిలోని సరస్వతీ మందిరంలో జన్మభూమి కార్యక్రమంలో కమిషనర్ మధుసూ దన్‌రెడ్డి, తహశీల్దార్ ఎల్‌వి ప్రసాద్, ఆయా వార్డు ప్రజలు పాల్గొన్నారు.

గాలివీడులో...: మండలంలోని గరుగుపల్లె, గుండ్లచెరువు గ్రామం పశువులవాండ్లపల్లెలో జన్మభూమి కార్యక్రమం సర్పంచ్ ఆధ్వర్యంలో ఈ గ్రామ సభ నిర్వ హించారు. తహశీల్దార్ భవానీ బాధితుల నుంచి 17 దరఖాస్తులు స్వీకరించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపిడిఒ వెంకట సుబ్బయ్య, వైద్య, ఆరోగ్య, ఐసిడిఎస్ సిబ్బంది, అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

వేంపల్లిలో...: మంలంలో టి.వెల్లం వారిపల్లె, నాగూరు గ్రామాలలో జన్మభూమి కార్యక్రమం నిర్వహించారు. స్పెషల్ ఆపీసర్ శ్రీనివాసులరెడ్డి, అభివృద్ధి అధికారి వెంకట రమణయ్య, తహశీల్దార్ ప్రభాకర్‌ల ఆధ్వర్యంలో గ్రామ సభ నిర్వహించారు. కార్యక్రమంలో ఇఒపిఆర్‌డి శేఖర్‌నాయక్, ఆర్ఐ శ్రీనాథ్, ఆర్‌డబ్ల్యూఎస్ ఎఇ మధుసూధన్, వెలుగు ఎపిఎం ఖాదర్‌వలి, వ్యవసాయాధికారులు జోష్ణ, గౌతమి, డాక్టర్లు ప్రవీణ్‌కుమార్, గౌతమి పాల్గొన్నారు.

రాయచోటిటౌన్‌లో...: పట్టణ పరిధిలోని జూనియర్ కళాశాల నందు నిర్వహించిన జన్మభూమి కార్యక్రమం ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి ఆయుష్ వైద్య శిబిరాన్ని సందర్శించారు. వైద్యులు డాక్టర్ జవహర్ జహోన్, సౌభాగ్యలను, ఆయుష్ సంబంధించిన వారిని ఎంత మందికి వైద్యం చేశారని అడిగి తెలుసుకొన్నారు. వైద్య శిబిరంలో యునాని, హోమియో, ఆయుర్వేద సిబ్బంది పాల్గొన్నారు.

లక్కిరెడ్డిపల్లెలో...: మండల కేంద్రంలోని కస్తూరిరాజుగారిపల్లెలో జన్మ భూమి కార్యక్రమం నిర్వహిచారు. ఈ గ్రామ సభలో మండల స్పెషల్ ఆపీసర్ శివప్రసాద్, ఎంపిడిఒ రవికుమార్‌రెడ్డి, తహశీల్దార్ వెంకటరమణలు పాల్గొన్నారు. అర్హులైన వారికి పింఛన్లు, రేషన్‌కార్డులు అందజేశారు. కార్యక్రమంలో ఎంఇఒ చక్రేనాయక్, సూపరింటెంటెంట్‌డెంట్ హైదర్‌వలి, ఎంపిటిసి సిద్దక రామ చంద్రారెడ్డి, సర్పంచ్ లక్ష్మిదేవి, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రీజనల్ మేనేజర్ ప్రసాద్

హ్యాపీ హౌసింగ్‌ను సద్వినియోగం చేసుకోండి

ప్రజాశక్తి - వేంపల్లి

మండల కేంద్రమైన వేంపల్లిలోని ఎపిజిబి ప్రధాన శాఖను గురువారం రీజనల్ మేనేజర్ విసికె ప్రసాద్ సందర్శించారు. బ్యాంకులోని రికార్డులను పరిశీలించారు. మేనేజర్ సుబ్బారెడ్డిని వివరాలు అడిగి తెలుసుకొన్నారు. అనం తరం విలేకరులతో మాట్లాడుతూ నూతన సంవత్సరం సందర్భంగా హ్యాపీ హౌసింగ్ పథకం ప్రవేశపెట్టినట్లు తెలియజేశారు. ఈ పథకం ద్వారా జనవరి నుంచి ఫిబ్రవరి నెలాఖరు వరకు గృహ రుణాలు తీసుకొనే వారికి ప్రాసెసింగ్ చార్జీలు ఉండవన్నారు. రూ.50 లక్షలకు పైగా రుణాలు తీసుకొనే వారికి 0.5 శాతం వడ్డీ తగ్గిస్తామన్నారు. ఎపిజిబి ముఖ్య ఉద్దేశం మధ్యతరగతి కుటుంబాల అభివృద్ధే లక్ష్యమన్నారు. కడప రీజియన్ పరిధిలో 2017 డిసెంబర్ ఆఖరుకు మొత్తం 61 బ్యాంకులలో రూ.2020 కోట్లు డిపాజిట్లు చేశారన్నారు. ఇందులో రూ.1322 కోట్లు రుణాలు ఇచ్చామన్నారు. అనుకొన్న టార్గెట్ అధిగమించామన్నారు. త్వరలో ముద్దనూరు, సింహాద్రిపురం, ప్రొద్దుటూర్లలో కొత్త ఏటిఎంలు ప్రారంభిస్తామన్నారు. కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ మంజులాదేవి, పీల్డ్‌ఆఫీసర్ శివకుమార్ పాల్గొన్నారు.

మరుగుదొడ్లపై విద్యార్థుల వినూత్న ప్రదర్శన

ప్రజాశక్తి - గాలివీడు

చెంబు చచ్చించి-ఆత్మగౌరవం పెరిగిందనే నినాదంతో గురువారం బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులతో కలిసి వినూత్న రీతిలో చెంబు శవయాత్ర నిర్వహించారు. చెంబును పాతిపెడదామంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు రెడ్డెన్న మాట్లాడుతూ ప్రతి ఇంటిలో మరుగుదొడ్డి నిర్మించుకొని ఆత్మగౌరవాన్ని పెంపొందింపజేసుకోవాలన్నారు. ఒడిఎఫ్‌గా గాలివీడు గ్రామం గుర్తింపు కావాలన్నారు. ప్రతి ఒక్కరు మరుగుదొడ్డి నిర్మించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో రమణయ్య, రాజశేఖర్, గౌస్ మొద్దీన్, రాధాక్రిష్ణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



శవయాత్ర చేస్తున్న విద్యార్థులు

ఉద్యాన పంటలకు గిట్టుబాటు ధర కల్పిస్తాం

శాసన మండలి మాజీ ఉపాధ్యక్షుడు సతీష్‌రెడ్డి

ప్రజాశక్తి-పులివెందుల

జిల్లాలో ఉద్యాన పంటలకు గిట్టుబాటు ధర కల్పిస్తామని శాసనమండలి మాజీ ఉపాధ్యక్షుడు సతీష్‌రెడ్డి స్పష్టం చేశారు. స్థానిక టిడిపి కార్యాలయంలో గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ జిల్లాలో హార్టికల్చర్‌హబ్ ఏర్పాటు చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు సిద్దంగా ఉన్నారన్నారు. ఉద్యాన రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వ్యయప్రయాసాలకు గురికాకుండా పండ్ల పరిశ్రమలను రైతులకు అందుబాటులోకి తెచ్చేందుకు చంద్రబాబు కృషి చేస్తున్నారని తెలిపారు. పులివెందుల పట్టణంలో బుధవారం నిర్వహించిన జన్మభూమి గ్రామ సభలో ఎంపీ అవినాష్‌రెడ్డి తీరు బాధకరమన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలో సమస్యలు వివరించి వాటిని పరిష్కరించాలని కోరివుంటే తాము కూడా అభినందించేవారమన్నారు. టిడిపి చేపట్టిన సంక్షేమ పథకాలపై వైసిపి అధినేత జగన్, ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డిలు అసత్య ప్రచారాలకే మొగ్గు చూపుతున్నారని విమర్శించారు. రుణమాఫీపై అసత్య ప్రచారాలు చేస్తూ రైతులను అయోమయానికి గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చిత్రావతిలో కనీసం 12 టిఎంసిల నీటిని నిల్వ చేసి చుక్క నీరు కూడా వృధా కాకుండా చర్యలు చేపట్టామన్నారు. నియోజకవర్గంలోని అన్ని చెరువలను నీటితో నింపితే భూగర్భ జలాలు కూడా పెరిగే అవకాశం ఉందన్నారు. ఆ దిశగా టిడిపి ప్రభుత్వం చర్యలకు ఉపక్రమించిందన్నారు. ప్రస్తుతం చిత్రావతిలో నీటిని చూస్తే రెండేళ్ల పాటు సాగు, తాగునీటికి ఇబ్బందులు ఉండవనిపిస్తుంది. 2014లో కాంగ్రెస్ హయాంలో నీటిపారుదలశాఖ రూ.2400 కోట్లు ఖర్చు చేసిందని, అదే టిడిపి ప్రభుత్వం సుమారు రెండువేల కోట్ల రూపాయలు ఖర్చు చేశామన్నారు.



కబడ్డీ ఆడుతున్న మార్కెట్ చైర్మన్, మండల అధికారులు

ఉల్లాసానికి క్రీడలు అవసరం

ప్రజాశక్తి - రామాపురం

మనసు ఉల్లాసానికి క్రీడలు ఎంతో దోహదపడతాయని ప్రత్యేక అధికారి చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. మండలంలోని హసనాపురం పంచాయతీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం ఆయన క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు కూడా అవసరమన్నారు. క్రీడల్లో రాణించిన వారికి భవిష్యత్తు బాగుంటుందన్నారు. పివి సింధు, కోహ్లీ, సచిన్ లాంటి వారు క్రీడల్లో రాణించారన్నారు. సమయ వచ్చినప్పుడల్లా క్రీడలు ఆడాలన్నారు. లక్కిరెడ్డిపల్లె మార్కెట్ కమిటి చైర్మన్ ఎం. రమేష్‌రెడ్డి, తహశీల్దార్, ఎంపిడిఒ, సర్పంచ్‌లు కబడ్డీ ఆడి విద్యార్థులను ఆనందింపజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు షామీర్‌బాషా, ఉపాధ్యాయులు వెంకటసుబ్బారెడ్డి, రాజగోపాల్, పిఇటి రెడ్డెమ్మ పాల్గొన్నారు.

బహిరంగ మలవిసర్జన నిర్మూలకు కృషి

ప్రజాశక్తి - గాలివీడు

బహిరంగ మలవిసర్జన నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎగువగొట్టివీడు ఉన్నత పాఠశాల ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయులు కానాల శివారెడ్డి పేర్కొన్నారు. గురువారం ఎగువగొట్టివీడు వీధులలో విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు .ఈ ర్యాలీలో జన విజ్ఞాన వేధిక కర పత్రాలను పంచిపెట్టారు. ఈ సందర్భంగా శివారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు బహిరంగ మలవిసర్జన వల్ల కలిగే నష్టాలపై ప్లకార్డులతో ఇంటింటికి తిరుగుతూ నినాదాలు చేశారు. విద్యార్థులు పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు. తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జన్మభూమి-మాఊరులో కలెక్టర్

ప్రజాశక్తి - బ్రహ్మంగారిమఠం

బిమఠం మండలంలోనిమల్లె పల్లె పంచాయతీలో 5వ విడత జన్మభూమి మా ఊరు కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి కలెక్టర్ బాబురావునాయుడు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జన్మభూమి కార్యక్రమంలో పేద ప్రజల సమస్యలు ఉంటే అవి అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని తెలిపారు. పేదల సమస్యల పరిష్కారం కోసం జన్మభూమి ఏర్పాటు చేశారని తెలిపారు. సమస్యలు పరిష్కరించడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఉపేక్షించేది లేదన్నారు. వ్యక్తిగత మరుగుదొడ్లు లేని వారు వెంటనే అధికారులను సంప్రదించాలని తెలిపారు. కార్యక్రమంలో ఎంపిడిఒ జగదీశ్వర్‌రెడ్డి, తహశీల్దార్ దామోదర్‌రెడ్డి, ఎంపిపి సర్పంచ్, పెంచలయ్య, అధికారులు పాల్గొన్నారు.

7న కబడ్డీ , ముగ్గుల పోటీలు

ప్రజాశక్తి - ముద్దనూరు

జన్మభూమి మా ఊరు/గ్రామసభ సందర్భంగా ఈనెల 7వతేదీన మహిళలకు ముగ్గులు, బాల బాలక్‌లకు కబడ్డీ పోటీలను నిర్వ హించనున్నట్లు ఎంపిడిఒ మనోహర్‌రాజు ఒక ప్రకటనలో తెలిపారు. పోటీల్లో గెలుపొందిన మహిళలకు ప్రథమ బహుమతి రూ.3వేలు, ద్వితీయ బహుమతి రూ. 2వేలు స్థానిక గణపతి రూ.1000నగదు పారిలోషికం ఇవ్వనున్నట్లు తెలిపారు. కబడ్డీ పాల్గొనే బాల, బాలికలకు గెలుపొందిన వారికి ప్రథమ బహుమతి రూ.3వేలు, ద్వితీయ బహుమతి రూ. 2,500లు పారితోషికాన్ని టిడిపి నాయకులు మధుసూదన్‌రెడ్డి అందించనున్నట్లు తెలిపారు. ఐసిడిఎస్ ఆద్వర్యంలో థర్డ్ పెస్టివల్ గర్భిణీలకు సీమంతాలు చేస్తారన్నారు. జన్మభూమిలో మంత్రి ఆదినారాయణరెడ్డి పాల్గొననున్నట్లు చెప్పారు. ఆసక్తి కలిగిన మహిళలు, యువతులు పోటీలో పాల్గొని విజయవంతం చేపించాలని కోరారు.

ప్రొటోకాల్ పాటించకపోవడం దారుణం

ప్రజాశక్తి - చెన్నూరు

జడ్‌పి చైర్మన్ దళితుడు కావడం వల్లే ప్రొటోకాల్ పాటించకుండా అగౌరవ పరుస్తున్నారని పిసిసి మెంబర్ కమలాపురం కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి పొట్టిపాటి చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. గురువారం ఆయన చెన్నూరులో విలేకరులతో మాట్లాడుతూ జడ్‌పి చైర్మన్ అంటే కేబినెట్ ర్యాంకు హోదా అనీ, ప్రోటోకాల్ విషయంలో జడ్‌పి ఛైర్మన్‌ను గౌరవపరచక పోవడం దారుణమైన విషయం అన్నారు. ప్రథమ పౌరుడైన జడ్‌పి ఛైర్మన్ గూడురు రవిని అవమానించడం బాధాకరమని తెలిపారు. దళితులకు రాజ్యాంగం కల్పించిన హక్కులను కాలరాస్తూ తెలుగుదేశం ప్రభుత్వం చాలా దారుణంగా వ్యవరిస్తోంది అన్నారు. సమావేశంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నాగరాజారెడ్డి, ఉపాధ్యక్షుడు గురివిరెడ్డి పాల్గొన్నారు.

జన్మభూమి కన్నతల్లి లాంటిది

ప్రజాశక్తి - చెన్నూరు

జన్మభూమి కన్నతల్లి లాంటిదనీ, సమస్యలు పరిష్కరించుకునేందుకు జన్మభూమి సభ మంచి అవకాశం అని ఎమ్మెల్సీ బాబు రాజేంద్రప్రసాద్, మాజీ ఎమ్మెల్సీ పుత్తా నర సింహా రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని గుర్రంపాడు పంచాయతీలో ఓబుళంపల్లె జన్మభూమి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో రూ.30లక్షలతో సిమెంట్ రోడ్డు నిర్మించామనీ, అర్హులైన ప్రతి ఒక్కరికి ఫించన్, పక్కగృహాలు, మరుగుదొడ్లు, మంజూరు చేశామని తెలిపారు ప్రతి ఒక్కరు చంద్రన్న కానుకను సద్వినియోగం చేసుకోవా లని అన్నారు. కార్యక్రమంలో ఎంపిపి బాలమ్మ, ఉపాధ్యక్షుడు విజయ భాస్కర్‌రెడ్డి, మార్కెట్ యార్డు చైర్మన్ శివారెడ్డి, సర్పంచ్ రమణమ్మ, నాయకులు వెంకట సుబ్బారెడ్డి, శ్రీనివాసులరెడ్డి, ఎంపిడిఒ మహబూబ్‌బీ, తహశీల్దార్ సత్యానందం, ఎఇలు తిరుపాల్ నాయక్ పాల్గొన్నారు.

బహిరంగ మలమూత్ర విసర్జనతో రోగాలు



మాట్లాడుతున్న చైర్‌పర్సన్ తులసి

ప్రజాశక్తి - జమ్మలమడుగు

బహిరంగ మల, మూత్ర విజర్జన వల్ల రోగాలు తప్పవని ఉపాధ్యాయ ఎంఎల్‌సి కత్తి నరసింహారెడ్డి అన్నారు. గురువారం నగర పంచాయితీ ఆధ్వర్యంలో నిర్వహించే చెత్త కుండీల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రతి ఒక్కరూ మరుగుదొడ్డిని నిర్మించుకోవా లన్నారు. నిర్మాణానికి అయ్యే ఖర్చు రూ. 15వేల రూపాయలు ప్రభుత్వమే అందిస్తుందనీ, వాటిని ఉపయోగించుకోవాలన్నారు. అపరిశుభ్రత వల్ల చలి, జ్వరం, దద్దుర్లు, గజ్జి, తామర వంటివి వస్తాయన్నారు. ఇల్లు, ఇంటి బయట పరిసరాలను కూడా శుభ్రంగా ఉంచుకోవా లన్నారు. వంట గదిలో దోమలు రాకుండా చూసుకోవాలన్నారు. అనంతరం చైర్‌పర్సన్ తాతిరెడ్డి తులసి మాట్లాడుతూ స్వచ్ఛ సర్వేక్షన్‌లో భాగంగా చెత్తకుండీలు ఇస్తున్నామన్నారు. ఇప్పటి వరకు ప్రభుత్వం నుంచి 260 మంజూరయ్యాయనీ, తాతిరెడ్డి సూర్యనారాయణరెడ్డి ట్రస్టు ద్వారా 250కుండీలను ఇచ్చారని తెలిపారు. ప్రజలు వీటిని ఉపయోగించుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో తాతిరెడ్డి సూర్యనారాయణరెడ్డి, మున్సిపల్ కమిషనర్ లక్ష్మీరాజ్యం, ఐసిడిఎస్ సిడిపిఒ ముంతాజ్‌బేగం, సూపర్‌వైజర్ గౌసియా బేగం, అధికారులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ సౌకర్యాలు ఉపయోగించుకోండి

ప్రభుత్వ విప్ పొన్నపురెడ్డి రామసుబ్బారెడ్డి

ప్రజాశక్తి- జమ్మలమడుగు

ప్రభుత్వ పథకాలు ఉపయోగించుకోవాలని ప్రభుత్వ విప్, ఎంఎల్‌సి పొన్నపురెడ్డి రామసుబ్బారెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని మోరగుడి గ్రామంలోని సచివాలయంలో ఏర్పాటు చేసిన గ్రామసభకు ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా రామసుబ్బారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం పేదల ప్రజలను దృష్టిలో ఉంచుకునే సిఎం సహాయనిధి అందిస్తుందన్నారు. చంద్రన్న బీమా పథకంలో అందరూ సభ్యులుగా చేరాలని తెలిపారు. ఐసిడిఎస్‌లో అందించే పౌష్టికాహారం ప్రతి గర్భిణీ తీసుకోవాలన్నారు. ప్రస్తుతం సమాజంలో రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని వాటిని నియంత్రించడానికి అధికారులతో పాటూ ప్రజలు కూడా సహకరించాలన్నారు. రాష్ట్రం లోటు బడ్జెట్‌లో ఉన్నప్పటికీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పేదలకు అందించే సంక్షేమ పథకాల్లో ఎటువంటి జాప్యం లేకుండా చూస్తున్నారన్నారు. అనంతరం కార్డుదారులకు చంద్రన్న కానుక పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మెన్ జంబాపురం రమణారెడ్డి, పొన్నపురెడ్డి గిరిధర్‌రెడ్డి, సర్పంచ్ సి.జె. కొండయ్య, తహశీల్దార్ చంద్రశేఖర్‌రెడ్డి, మెడికల్ ఆఫీసర్ గీత, చేనేత జౌళి శాఖ అధికారి రవిప్రకాశ్‌రెడ్డిలతో పాటూ అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.



చంద్రన్న కానుక పంపిణీ చేస్తున్న రామసుబ్బారెడ్డి

పరిసరాల పరిశుభ్రతతో ఆరోగ్యం

స్పెషల్ ఆఫీసర్ అజయ్‌కుమార్



ప్రతిజ్ఞ చేయిస్తున్న అధికారులు

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు టౌన్

గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకుని, ప్రతి ఇంట్లో మరుగుదొడ్డి నిర్మించుకున్నపుడే సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చని స్పెషల్ ఆఫీసర్ అజయ్‌కుమార్ పేర్కొన్నారు. జన్మభూమి–మా ఊరు కార్యక్రమం కామనూరులో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తహశీల్దార్ వెంకటరెడ్డి, ఎంపిడిఒ సుబ్రమణ్యం అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలు ప్రభుత్వం అందించే ప్రతి సంక్షేమ పథకాన్ని అందిపుచ్చుకుంటూ అభివృద్ధి చెందాలని పేర్కొన్నారు. స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్‌ను నిర్మించుకునేందుకు ప్రజలందరు సహకరించాలన్నారు. అనంతరం వారి చేత ప్రతిజ్ఞ చేయించారు. అర్హులకు రేషన్‌కార్డులు, చంద్రన్న కానుకలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో వ్యవసాయ అధికారి సాగర్‌కుమార్‌రెడ్డి, డ్వాక్రా అధికారి సుజాత, ఇఒ పిఆర్‌డి హసీనా పాల్గొన్నారు.

దళితవాడలను సందర్శించిన 'సిటు' నాయకులు



దళితుల సమస్యలు తెలుసుకుంటున్న నాయకులు

ప్రజాశక్తి - మైదుకూరు

మండలంలోని నంద్యాలంపేట లోకాయపల్లి దళితవాడలను సిఐటియు దళిత సంఘాల నాయకులు సందర్శించారు. జరిగిన సంఘటనలపై స్థానికులను అడిగి తెలుసుకున్నారు. అగ్రకులాలకు చెందిన కొందరు తమపై మూడురోజులుగా దాడులు చేస్తున్నారంటూ లోకాయపల్లి కు చెందిన ప్రజలు నాయకుల దృష్టికి తీసుకు వచ్చారు. ఈ దాడులను గురించి మైదుకూరు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశామని తమకు రక్షణ కల్పించాలని వారు కోరారు. అసభ్యపద జాలంతో తిడుతున్నారనీ, ఊరు విడిచి వెళ్ళాలంటూ కారణం చెప్పకుండా దాడి చేస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నట్లు తెలిపారు. అన్ని విధాలుగా తాము అండగా ఉంటామని దళితులకు నాయకులు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కెవిపియస్ నాయకులు సునీల్, సిఐటియు నాయకులు శివకుమార్, సుబ్బరాయుడు, రాజా, షరీఫ్, దేవా, పాల్గొన్నారు.



ఇసుకలో చెంబులను పూడుస్తున్న విద్యార్థులు

బహిరంగ మల,మూత్ర విసర్జన వద్దంటూ ర్యాలీ

ప్రజాశక్తి- జమ్మలమడుగు

బహిరంగ మలమూత్ర విసర్జన ద్వారా పలు రకాల రోగాలు వస్తాయని వాటిపై అవగాహన కలిగి ఉండాలని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ హనుమంతరావు అన్నారు. నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు బాధ్యత వహించాలని చెప్పారు. బహిరంగ మలమూత్ర విసర్జన చేయరాదని కన్నెలూరులోని ప్రజలకు విద్యార్థులలతో కలసి ర్యాలీ నిర్వహించారు. వినూత్న రీతిలో కట్టెలకు చెంబులు ఏర్పాటు చేసి వాటిని దూరంగా ఇసుకలో పూడ్చేశారు. కాలనీలోని ప్రజలు చిన్నారులు చేసిన ఈ పనిని ఆశ్చర్యంగా చూశారు. కార్యక్రమంలో కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు జన్మభూమి కమిటీలకేనా

ప్రజాశక్తి - చాపాడు

సంక్షేమ పథకాలైన ఫించన్లు, రేషన్‌కార్డు, గృహాలు అర్హులైన వారికి ఏమాత్రం అందడం లేదనీ, జన్మభూమి–కమిటీ సూచించిన వారికి మాత్రమే అందుతున్నాయని, అలాంటప్పుడు సభలు పెట్టి అర్జీలు స్వీకరించడం ఎందుకని జడ్‌పిటిసి సి.ఎస్.ఆర్. బాలనరసిం హారెడ్డి ప్రశ్నించారు. గురువారం మండల కేంద్రమైన చాపాడులో జన్మభూమి మాఊరు కార్యక్రమం ఎంపిడిఒ రామదాసు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కొంతమంది ఇళ్ళ స్థలాలు కావాలని కోరారు. జడ్‌పిటిసి మాట్లాడుతూ అర్హులందరికీ ఇళ్ల స్థలాలు అందడం లేదని చెప్పారు. ఎంపిపి వెంకటలక్షుమ్మ మాట్లాడుతూ అర్హులైన వారికి అన్యాయం జరిగిందన్నారు. మండల ప్రత్యేక అధికారి శ్రీకాంత్‌రెడ్డి, ఉప ఎంపిపి సానా నరసింహారెడ్డి, సర్పంచ్ పర్విన్, ఎంపిటిసి భారతి నూతనంగా మంజూరు చేసిన చంద్రన్నకానుకలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, స్థానిక నాయకులు రామచంద్రారెడ్డి, అక్బర్ వల్లి, సలీమ్, మల్లిఖార్జునరెడ్డి, ప్రజలు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న శంకర్‌బాలాజి

ఆలయ భూములు ఆక్రమిస్తే చర్యలు

ప్రజాశక్తి - చాపాడు

ఆలయ భూములను ఎవరైనా ఆక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని దేవదాయశాఖ అసిస్టెంట్ కమిషనర్ శంకర్ బాలాజీ పేర్కొన్నారు. గురువారం ఆయన చాపాడులో నిర్వహించిన జన్మభూమి–మాఊరు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా జన్మభూమి సభలలో తమ సిబ్బంది పాల్గొని ఆలయ భూముల వివరాలను వెల్లడిస్తున్నారని ఎవరికైనా అభ్యంతరాలు ఉంటే పరిష్కరించుకోవాలని చెప్పారు. చాపాడు మండల పరిధిలో 352.49 ఎకరాలు ఆక్రమణకు గురైనట్లు గుర్తించామన్నారు. కార్యక్రమంలో అల్లాడుపల్లె దేవస్థాన ఇఒ వెంకట రమణారెడ్డి, మండల అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

ప్రకటన సవరణ

కడప జిల్లా దువ్వూరు మండలం చిన్న సంగనపల్లి సర్పంచ్ నారువల్లి చక్రీధర్‌రెడ్డి క్యాలెండర్ యాడ్‌లో చిన్న తప్పిదం జరిగినందున అందుకు టిడిపికి చెందిన నాయకుల ఫోటోలకు బదులు వైసిపి నాయకులు ఫోటోలు పడినందున మేము చింతిస్తున్నాము.

కడప నగరంలోని హాస్పిటల్స్

తిరుమల హాస్పిటల్, 7 రోడ్లు	08562 - 222140
భారతి హాస్పిటల్, ఎర్రముక్కపల్లి	08562 - 257089
శ్రీ హాస్పిటల్, ద్వారకానగర్	08562 - 257499
ఉషారాణి హాస్పిటల్, ద్వారకానగర్	08562 - 245098
అరవింద్ కంటి ఆస్పత్రి, ఆర్.కె.నగర్	08562 - 246890
కొమ్మా సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి	91000 13357
శ్రీమోహన్ హాస్పిటల్, ఆర్‌టిసి బస్టాండ్	08562 - 246171
సూర్య హాస్పిటల్, మారుతీనగర్	08562 - 251999
తులశమ్మ హాస్పిటల్, నాగరాజుపేట	08562 - 241550
అశ్వని చిన్నపిల్లల హాస్పిటల్, ద్వారకానగర్	98850 16122

పిఆర్‌సి బకాయిలు వెంటనే విడుదల చేయాలి

ప్రజాశక్తి - లక్కిరెడ్డిపల్లె

రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు రావాల్సిన బకాయిలు, రెండవ విడతల డిఎలను వెంటనే ప్రకటించాలని పిఆర్‌టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొండూరు శ్రీనివాసరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం ప్రాథమిక పాఠశాలలో ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2015 పిఆర్‌సి బకాయిలను వెంటనే విడుదల చేయాలన్నారు. 2018 కమిటిని ఏర్పాటు చేయాలన్నారు. పెండింగ్‌లో ఉన్న ప్రక్రియను ప్రారంభించాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు శ్రీనివాసులు, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రవీంద్ర, శ్రీనివాసులు, జిల్లా కౌన్సిలర్ సురేష్‌బాబు, లక్ష్మిపతి, రామాంజినేయులు, జయరాములు, రామ తులసమ్మ పాల్గొన్నారు.

మరుగుదొడ్ల నిర్మాణం తప్పనిసరి

ప్రజాశక్తి - లక్కిరెడ్డిపల్లె

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన ప్రతి ఇంటికి మరుగుదొడ్డి కార్యక్రమంపై శ్రీవెంకటేశ్వర జూనియర్ కళాశాల విద్యార్థులచే గురువారం ర్యాలీ



ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు, విద్యార్థులు

నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల నుండి మూడు రోడ్ల కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు. ప్రత్యేక అధికారి శివప్రసాద్, ప్రిన్సిపాల్ సహదేవరెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మరుగుదొడ్డి నిర్మించుకోవాలన్నారు. మహిళల ఆత్మ గౌరవం కాపాడాలన్నారు. ప్రభుత్వం రూ. 15వేలు నిధులు వెచ్చిస్తుందన్నారు. గ్రామాలలో ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరు తప్పకుండా నిర్మించుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఒ రవికుమార్‌రెడ్డి, ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ అధికారి రామ్మోహన్‌రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆక్రమణదారులపై చర్యలు

ప్రజాశక్తి - గాలివీడు

గాలివీడు పంచాయతీ పక్కీరారెడ్డిగారిపల్లెకు చెందిన రైతులు గురువారం తహశీల్దార్ భవానీకి వినతి పత్రం సమర్పించారు. లోకయ్య అనే రైతు మాట్లాడుతూ కొన కాలువకు వెళ్లే కాలువ కింద 200 ఎకరాలు సాగులో ఉన్నాయని, చెక్‌డ్యాం నుంచి కాలువకు నీరు రాక పొలాలు బీడుగా ఉన్నాయని, కాలువ మరమ్మతుల నిధుల కొరకు ప్రకటనలు వచ్చాయని, బండి వీరయ్య అనే వ్యక్తి కాలువను మూసి వేసి, గుమ్మన్న కుంటను, కొన కాలువకు వెళ్లే దారిని ఆక్రమించి చదును చేసుకొన్నాడని, సర్వే నెం.1088, 636లో భూమిని ఆక్రమించి రైతులు ఇబ్బంది పడే విధంగా చేశాడని, ఆక్రమించిన అతనిపై చర్యలు తీసు కోవాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. తహశీల్దార్ మాట్లాడుతూ ఆక్రమించిన వ్యక్తిపై చర్యలు తీసుకొం టామని అన్నారు. వినతి పత్రం సమర్పించిన వారిలో అహోబిలం, రాజన్న, వెంకటసుబ్బన్న, సాయినాథరెడ్డి, రమేష్, శ్రీనివాసులు, శివారెడ్డి పలువురు ఉన్నారు.

ఎంపీని అడ్డుకోవడం దారుణం

ప్రజాశక్తి-పులివెందుల

పులివెందుల పట్టణంలో బుధవారం జరిగిన జన్మభూమి గ్రామ సభలో కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి ప్రసంగాన్ని సిఎం ముఖ్యమంత్రి చంద్రబాబు అడ్డుకోవడం దారుణమని వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి రసూల్, బీసీసెల్ అధ్యక్షుడు చంద్రమౌళిలు విమర్శించారు. స్థానిక పాత ఎంఎల్ఎ కార్యాలయంలో గురువారం వారు విలేకరులతో మాటాడుతూ పట్టణంలో స్థానిక ధ్యాన్‌చంద్ క్రీడామైదానంలో ఏర్పాటు చేసిన గ్రామ సభకు ముఖ్య మంత్రి హాజరయ్యారన్నారు. ప్రజల సమస్యల గురించి ప్రస్తావించి వాటి పరిష్కారం కోసం అవినాష్‌రెడ్డి ప్రయత్నిం చారన్నారు. కానీ టిడిపి ప్రభుత్వ వైఫల్యాలు ఎక్కడ భయటపెడతారోనన్న భయంతో చంద్రబాబు మైక్ కట్ చేయించారని ఆరోపించారు.

వేంపల్లిలో...: పులివెందులలో జరిగిన జన్మభూమి కార్యక్రమంలో ఎంపి అవినాష్‌రెడ్డి ప్రసంగాన్ని సాక్షాత్తు ముఖ్యమంత్రి అడ్డుకోవడం దారుణమైన విషయ మని గురు వారం వైసిపి మండల కన్వీనర్ చంద్ర ఓబుల్‌రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ పార్లమెంట్ సభ్యునికి ఉన్న హక్కును హరించి వేయడం అప్రజాస్వామ్యకమన్నారు. పోతిరెడ్డిపాడు, హెడ్ రెగ్యులేటరీ సామర్థ్యాన్ని పెంచడం, గండికోట, పైడిపాళెం ప్రాజెక్టు నిర్మాణం డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి నాయకత్వంలో 85 శాతం పూర్తి అయ్యాయన్నారు. టిడిపి వారు రూ. 23 కోట్లు మాత్రమే ఖర్చు పెట్టి లస్కర్ పాత్రను పోషించి నీళ్లు విడుదల చేసి నీళ్లు రావడానికి మే మే కారణమని గొప్పలు చెప్పు కోవడం దారుణమన్నారు. వైఎస్ఆర్ చేసిన పనులను జన్మభూమి బహిరంగ సభలో ఎంపి ప్రస్తావిస్తుండగా చంద్రబాబు మైక్ లాక్కోవడం అప్రజాస్వామ్యకమన్నారు. వేధికపై కనీసం ప్రోటోకాల్ పాటించకుండా రౌడీ షీటర్లను, వార్డు మెంబర్లు కానీ వారిని స్టేజీ పైకి ఎక్కించి ఎంపి వద్ద నుండి మైకును లాక్కోనేలా చేయడం అన్యా యమన్నారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి కాలేషా, మాజీ సర్పంచులు సూరి, చలపతి, మండల బిసి కన్వీనర్ అంజి, మైనార్టీ నేతలు మునీర్, టోపీవలి, నిస్సార్ పాల్గొన్నారు.

చికెన్ ధర



చికెన్ స్కిన్‌లెస్ కిలో రూ. 180
చికెన్ విత్ స్కిన్ కిలో : 160



కోడిగుడ్లు డజను రూ. 42/-

సినిమాలు

రవి : హలో, **సుధ** : అక్సిజన్, **ప్రతాప్** : 2 కంట్రీస్, **రమేష్** : ఎంసిఎ, **మురళి** : ఒక్కక్షణం, **అమీర్** : టైగర్ జిందా హై, **తాహర్** : సప్తగిరి ఎల్ఎల్‌బి, **రాజా(రహత్)** : ప్రోజెక్టు, **ఎస్ఆర్ (సాయిబాబా)**: ఎంసిఎ, **అప్సర** : రాజుగారిగది-2

కూరగాయల ధరలు

రకాలు	కిలో(రూ)
మటిక	20
టమోటా	09
బీన్స్	30
దొండకాయలు	26
క్యారెట్	66
కాలీఫ్లవర్ (ఒకటి)	32
కాకరకాయలు	20
పచ్చిమిర్చి	20
వంకాయలు	16
బెండకాయలు	20
బంగాళదుంపలు	18
చిక్కుడు	20
బీట్రూట్	30
అల్లం (పాతది)	48
అల్లం (కొత్తది)	48
ముల్లంగి	18
బీరకాయలు	20
అలసంద	24
మునగకాయలు (నాలుగు)	10
నిమ్మకాయలు (డజను)	10
కరివేపాకు (కట్ట)	01
కొత్తిమీర (కట్ట)	05
పొదీనా (కట్ట)	06

నగరంలోని పోలీస్ స్టేషన్ల ఫోన్ నెంబర్లు

పోలీస్ కంట్రోల్ రూము	100	గ్రామీణ	9440796907
డీఎస్పీ	9440796904	టుటౌన్	9440796990
వన్‌టౌన్	9440796905	సీసీఎస్	9440796917
చిన్నచౌకు	9440796911	రిమ్స్	9440901823

రైళ్ల రాకపోకల వివరాలు

కడప రైల్వేస్టేషన్ మీదుగా ప్రతిరోజు 19 రైళ్లు వివిధ ప్రాంతాలకు రాకపోకలు సాగిస్తుంటాయి. ఇవి కాక మరో 10రైళ్లు వారానికి ఒకటి, రెండు లేక మూడుసార్లు ఈ రైల్వేస్టేషన్ గుండా వెళ్తుంటాయి. మొత్తంగా 29రైళ్లు వేలాది మంది ప్రయాణీకులను వారి గమ్యస్థానాలకు చేరుస్తున్నాయి. కడప రైల్వేస్టేషన్ కాలనిర్ణయ పట్టిక ఇదే.

వ. సం	రైలు నెం.	ఏరోజు	నుంచి	వరకు	వచ్చే సమయం	వెళ్లే సమయం
1.	16352	సోమ, శుక్ర	నాగర్‌కోయిల్	ముంబై	00.34	00.35
2.	17652	ప్రతి రోజు	కాచిగూడ	చెన్నయ్,ఎగ్మోర్	00.49	00.50
3.	17420	ప్రతి రోజు	హైదరాబాద్	తిరుపతి	02.44	02.45
4.	16734	గురువారం	ఓఖా	రామేశ్వరం	03.23	03.25
5.	17416	ప్రతి రోజు	కొల్హాపూర్	తిరుపతి	04.20	04.25
6.	11028	ప్రతి రోజు	చెన్నయ్	ముంబై	04.34	04.35
7.	12797	ప్రతి రోజు	కాచిగూడ	చిత్తూరు	04.38	04.40
8.	16382	ప్రతి రోజు	కన్యాకుమారి	ముంబై	06.28	06.30
9.	16351	బుధవారం	ముంబాయి	నాగర్‌కోయిల్	07.18	07.20
10.	12707	సోమ/బుధ/శుక్ర	తిరుపతి	నిజాముద్దీన	07.58	08.00
11.	57274	ప్రతి రోజు	తిరుపతి	హుబ్లీ ప్యాసింజర్	09.13	09.15
12.	11044	ఆదివారం	మధురై	లోకమాన్యతిలక	09.30	09.40
13.	11041	ప్రతి రోజు	ముంబై	చెన్నయ్	10.03	10.05
14	12164	ప్రతి రోజు	చెన్నయ్, ఎగ్మోర్	దాదార్	11.29	11.30
15.	16381	ప్రతి రోజు	ముంబై	కన్యాకుమారి	11.33	11.35
16.	16733	శనివారం	రామేశ్వరం	ఓఖా	13.53	13.55
17	12163	ప్రతి రోజు	దాదార్	చెన్నయ్, ఎగ్మోర్	14.08	14.10
18	07606	మంగళవారం	కాచిగూడ	మంగళూరు	14.41	14.42
19	56012	ప్రతి రోజు	కడప	అరక్కోణం	13.45	14.35
20	07675	గురువారం	మంగళూరు	కాచిగూడ	15.22	15.23
21	11042	ప్రతిరోజు	చెన్నయ్	ముంబై	17.04	17.05
22.	57273	ప్రతిరోజు	హుబ్లీ	తిరుపతి(ప్యాసింజరు)	17.04	17.05
23.	12708	సోమ/గురు/శని	నిజామొద్దీన్	తిరుపతి	18.33	18.35
24.	17430	ప్రతి రోజు	తిరుపతి	హైదరాబాదు	19.00	19.05
25.	11043	శుక్రవారం	లోకమాన్యతిలక్	మధురై	19.33	19.35
26	12798	ప్రతి రోజు	చిత్తూరు	కాచిగూడ (వెంకటాద్రి)	21.08	21.10
27	11027	ప్రతి రోజు	ముంబై	చెన్నయ్(మెయిల్)	21.33	21.35
28.	17651	ప్రతి రోజు	చెన్నయ్, ఎగ్మోర్	కాచిగూడ	22.14	22.15
29.	17415	ప్రతి రోజు	తిరుపతి	కోల్హాపూర్(హరిప్రియ)	23.38	23.40

కడప రైల్వేస్టేషన్ విచారణ కేంద్రం నెం. 08562-242131

కడప నుంచి ప్రధాన నగరాలకు వెళ్లే బస్సుల వేళలు

జిల్లా కేంద్రమైన కడప నుంచి రోజూ హైదరాబాద్, విజయవాడ, బెంగళూరు, చెన్నయ్, శ్రీశైలం, నెల్లూరు, అనంతపురం, కర్నూలు ప్రాంతాలకు వెళ్లే బస్సుల సమయపాలన వివరాలు ఇలా...

బస్సు	సమయం
హైదరాబాదు	
డీలక్స్	06.15
సూపర్ లగ్జరీ	08.30
సూపర్ లగ్జరీ	09.30
సూపర్ లగ్జరీ	10.30
సూపర్ లగ్జరీ	11.30
ఎక్స్‌ప్రెస్	14.30
సూపర్ లగ్జరీ	20.00
సూపర్ లగ్జరీ(బిహెచ్ఇఎల్)	20.30
సూపర్ లగ్జరీ (కెపిహెచ్‌బి)	21.00
సూపర్ లగ్జరీ (జెడిఎంటి)	21.30
సూపర్ లగ్జరీ (ఇసీఐఎల్)	22.00
ఇంద్ర	22.30
సూపర్‌లగ్జరీ	22.45
బెంగుళూరు	
సూపర్ లగ్జరీ	00.30
ఎక్స్‌ప్రెస్	04.30
ఎక్స్‌ప్రెస్	07.00
సూపర్ లగ్జరీ	07.40
సూపర్ లగ్జరీ	08.30
ఇంద్ర	10.30
సూపర్ లగ్జరీ	11.30
డీలక్స్	14.30
సూపర్ లగ్జరీ	20.15
సూపర్ లగ్జరీ	22.00
సూపర్ లగ్జరీ	22.15
సూపర్ లగ్జరీ	22.30
సూపర్ లగ్జరీ	22.45
సూపర్ లగ్జరీ	23.00
ఇంద్ర	23.30
విజయవాడ	
సూపర్ లగ్జరీ	08.00
సూపర్ లగ్జరీ	09.00
సూపర్ లగ్జరీ	10.30
సూపర్ లగ్జరీ	18.30
సూపర్ లగ్జరీ	20.00
ఇంద్ర	21.00
సూపర్ లగ్జరీ	21.30
సూపర్ లగ్జరీ	22.00
ఇంద్ర	22.15
చెన్నయ్	
సూపర్ లగ్జరీ	08.40
సూపర్ లగ్జరీ	11.30
సూపర్ లగ్జరీ	21.30
సూపర్ లగ్జరీ	22.30
సూపర్ లగ్జరీ	23.30

- **కడప నుంచి శ్రీశైలంకు ఎక్స్‌ప్రెస్ ఉదయం 5.30, మధ్యాహ్నం 13.30 గంటలకు**
- **కడప నుంచి నెల్లూరు :** ఉదయం 4,00, 5.00, 6.00, 6.30, 7.00, 8.00, 8.30, 9.15, 10.00, 10.30, 11.00, 11.30, మధ్యాహ్నం 12.30, 1.30, 2.00, 2.30, 3.00, 3.30, 4.00, 4.30, 5.00, సాయంత్రం 6.00, 6.30గంటలకు
- **అనంతపురం :** ఉదయం 4.30, 5.00, 5.30, 6.30, 7.00, 8.00, 8.40, 9.00, 9.45, 10.25, 10.45, 11.15, 11.30, మధ్యాహ్నం 12.00, 12.20, 1.00, 1.30, 2.00, 2.15, 2.20, 3.15, 3.30, 4.30, సాయంత్రం 5.00, 5.15, 6.30, 7.30
- **కడప నుంచి కర్నూలు :** అర్ధరాత్రి 12.30, 12.45, 1.00, 1.30, 1.45, 2.00, 2.15, 2.45, 3.00, 3.20, 3.30, 3.45, ఉదయం 4.00, 4.30, 5.30, 6.00, 7.30, 8.00, 8.45, 9.00, 9.45, 10.00, 10.30, 10.45, 11.15, 11.30, 11.45, మధ్యాహ్నం 12.00, 12.30, 1.00, 1.20, 1.45, 2.00, 2.30, 3.30, 4.00, 4.30, 5.00, 5.30, రాత్రి 11.15. 11.35

విచారణ కేంద్రం ఫోన్ నెంబరు 08562-244160

చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం :'మేడా'



గర్భిణులకు సీమంతాలు నిర్వహిస్తున్న నాయకులు

ప్రజాశక్తి - నందలూరు

రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వల్లే రాష్ట్రాబివృద్ధి సాధ్యమవుతుందని ప్రభుత్వ విప్ మేడా వెంకటమల్లికార్జునరెడ్డి పేర్కొన్నారు. గురువారం అరవపల్లెలోని ఆర్అండ్‌బి అతిథి గృహంలో మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు సమ్మెట శివప్రసాద్, జడ్‌పిటిసి యల్లటూరు శివరామరాజు అధ్యక్షతన నిర్వహించిన ఐదో విడత జన్మభూమి-మా ఊరు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు రాష్ట్ర పరిశీలకులుగా హాజరైన ఎపిఎండిసి ఎండి వెంకయ్యాచౌదరిని ఎమ్మెల్యే మండలానికి పది మినరల్ వాటర్ ప్లాంట్ కావాలని కోరగా వెంటనే స్పందించిన ఎండి 15 ప్లాంట్లను మంజూరుకు హామి ఇచ్చారు. గర్భిణులకు సీమంతాలు, ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన చెక్కులు, చంద్రన్న కానుకలు, ఇతర పింఛన్‌లు, రేషన్ కార్డులను, ఇతర ప్రభుత్వ పథకాలను అర్హులకు పంపిణీ చేశారు. మగ్గుల పోటీలలో పాల్గొన్న మహిళలకు న్యాయనిర్ణేతగా మల్లెల శ్రీవాణి, ఎంపిపిలు మేడా పద్మజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపిపి మేడా పద్మజ, సింగిల్‌విండో అధ్యక్షుడు మేడా విజయభాస్కర్‌రెడ్డి, కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి శ్రీనివాసులు, తహశీల్దార్ చంద్రశేకర్, ఎంపిడిఒ మల్లీశ్వరి, ఇఒర్‌డి ప్రసాద్, ఒంటిమిట్ట సిఐ రవికుమార్, ఎస్ఐ ప్రతాప్‌రెడ్డి, మాజీ ఆర్‌టిసి రీజనల్ చైర్మన్ యెద్దల సుబ్బరాయుడు, ఆస్పత్రి కమిటీ చైర్మన్ ఒంటిమిట్ట నరసింహారెడ్డి, టిడిపి మహిళ అధ్యక్షురాలు మల్లెల శ్రీవాణి, రాజంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్ష, ఉపాధ్యక్షులు చమర్తి సురేష్‌రాజు, తాటి సుబ్బరాయుడు, మండల టిడిపి అధ్యక్షులు లక్ష్మీనరసయ్య, ఎంపిటిసిలు తాటి లక్ష్మీదేవి, శ్రీరాములు, వార్డుమెంబర్ తోట శివశంకర్, టిడిపి నాయకులు ధనుంజయనాయుడు, నవాబ్‌జాన్, గౌస్‌పీర్, మండల కో ఆప్షన్ సభ్యులు మున్వర్‌బాష, టిడిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, అధికారులు పాల్గొన్నారు.

రాజంపేట : ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పేద ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలని లక్ష్యంతో వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణానికి రూ.15 వేలు ఆర్థిక సహాయం అందిస్తున్నారని ప్రభుత్వ విప్ మేడా మల్లికార్జునరెడ్డి అన్నారు. గురువారం ఊటుకూరు, మున్సిపాలిటీ పరిధిలోని రాంనగర్‌లలో జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహించారు. జన్మభూమి కార్యక్రమంలో భాగంగా గర్భిణులకు అంగన్‌వాడీ ద్వారా పౌష్టికాహారం, నూతనంగా మంజూరైన రేషన్ కార్డులు, ఇళ్లు, ఇంటి స్థలాలు, పింఛన్‌లను పంపిణీ చేశారు. అనంతరం ప్రభుత్వ విప్ మేడా మల్లికార్జునరెడ్డిని సర్పంచ్ ఎంఎల్ నరసయ్య ఘనంగా సన్మానించారు. ముగ్గుల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో అబ్జర్వర్ చౌదరి, ఆర్‌డిఒ వీరబ్రహ్మాం, జిల్లా మహిళ అధ్యక్షురాలు మల్లెల శ్రీవాణి, సురేష్‌రాజు, కమిషనర్ రమణారెడ్డి, డిఇ శ్రీనివాసులు, టిపిఒ బాలాజీ, బాపనయ్యానాయుడు, కె.చెంగల్‌రాయుడు, సంజీవరావు, బాసినేని వెంకటేశ్వరనాయుడు, మల్లెల సుబ్బరాయుడు, ఉద్దండపు సుధాకర్, శవన వెంకటసుబ్బానాయుడు, డాక్టర్ సుధాకర్, అబ్దుల్లా, డాక్టర్ శేఖర్, కె.వి.రమణ, మిఠా సుబ్రమణ్యం, కొండన్న, కె.రమణ, పి.రాజా, అధికారులు పాల్గొన్నారు.

ఓబులవారిపల్లె :స్థానిక మంగళంపల్లె గ్రామంలో బిసిఆర్, కస్తూరి నాయకులకు చెందిన అధికార పార్టీకి చెందిన వర్గాల మధ్య జన్మభూమి-మా ఊరు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ, మరుగుదొడ్ల సమస్యలను గురించి బిసిఆర్ వర్గీయులు సభలో అధికారులను, నాయకుల పనితీరును నిలదీశారు. జడ్పీటీసీ రమణ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతి ఒక్కరికీ సంక్షేమం కోసం పథకాలను ప్రవేశపెడుతోందని, దీనిని అందరిని దృష్టిలో పెట్టుకోవాలని సూచించారు. కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, పశువైద్యశాఖ సిబ్బంది, ఆరోగ్య, వైద్య సిబ్బంది, వ్యవసాయశాఖ, ఆర్థికశాఖ, మాజీ కేంద్ర మంత్రి సాయిప్రతాప్, మండల స్పెషల్ ఆఫీసర్ రవీంధ్రనాథ్‌రెడ్డి, మండల ఉపాధ్యక్షులు చిన్నరాయుడు, గ్రామ ప్రజలు, సర్పంచ్ పాల్గొన్నారు.

పుల్లంపేట : ఐదో విడత కార్యక్రమంలో ప్రజలు ప్రభుత్వ పథకాలపై అధికారులను నిలదీస్తున్నారు. గురువారం మండలంలోని పివిజిపల్లె, రామసముద్రం పంచాయతీలలో జరిగిన జన్మభూమి కార్యక్రమానికి హాజరైన ప్రజలు పలు సమస్యలపై అధికారులను నిలదీశారు. మూడు రోజులుగా జరుగుతున్న జన్మభూమిలో అనేక ఏండ్లగా రేషన్‌కార్డులు, ఇంటి స్థలాలు, పక్కా ఇల్లు, పింఛన్‌లకు అర్జీలను పెట్టుకొంటున్న ఇంతవరకు మంజూరు కాలేదని మహిళలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతి సంవత్సరం జన్మభూమిపేరుతో ప్రచార ఆర్భాటాలు తప్ప ప్రజలకు ఉపయోగం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. జన్మభూమికి హాజరైన ప్రజల్లో చాలా వరకు పింఛన్ కోసం వచ్చిన వృద్దేలే ఉండడం కొసమెరుపు. కార్యక్రమంలో తహశీల్దార్ గౌరిశంకర్, ఎంపిడిఒ హుసేన్‌బాష, అధికారులు, టిడిపి మండల అధ్యక్షుడు లింగిట్ల వెంకటరమణనాయుడు, టిడిపి తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కృష్ణంనాయుడు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

చిట్వేలి :పేదల అభివృద్దే ప్రభుత్వం ముఖ్య ఉదేశ్యమని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కెకె చౌదరి అన్నారు. గురువారం ఆయన పోల్లోపల్లె గ్రామంలో జన్మభూమిలో మాట్లాడుతూ ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల నిరుపేదల అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తుందని వారికి అనేక సంక్షేమ పథకాలు చేపట్టి అర్హులైన వారికి అందుతున్నాయా లేదా అనే ఉదేశ్యంతోనే ఈ జన్మభూమి కార్యక్రమం చేపట్టామన్నారు. మండల పరిధిలోని మూలపల్లి, మేకనాపురం గ్రామాలలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నోడల్ అధికారి వెంకటసుబ్బారావు మాట్లాడుతూ ప్రభుత్వాసుత్రుల్లో ప్రసవం చేసుకున్న గ్రామీణ ప్రాంత మహిళలకు రూ.1000 నగదు, జెఎస్‌వై పథకం కింద చెల్లిస్తాం న్నారు. మేకనాపురంలోని ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ప్రభుత్వం బాలింతలకు, గర్భిణులకు పౌష్ఠికాహారం అందిస్తోందన్నారు. కార్యక్రమంలో పొన్నవోలు వైద్యాధికారి చెన్నారెడ్డి ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఎక్సైజ్ సిఐ విశ్వేశ్వరరావు, ఎంపిడిఒ జయసింహ, ఇఒపిఆర్‌డి సోమశేఖర్‌రెడ్డి, ఎంఇఒ హేమలత, హౌసింగ్ ఎఇ వసూరప్ప, సర్పంచ్ రాజశేఖర్‌యాదవ్‌లు పాల్గొన్నారు.



క్రీడాకారులతో కరాచాలం చేస్తున్న ఎంపిడిఒ మస్తాన్‌వలి

మహిళలు అన్ని రంగాల్లో ముందంజ

ప్రజాశక్తి - చిట్వేలి

ప్రస్తుతం మహిళలు అన్ని రంగాల్లో ముందంజలో ఉన్నారని ఎంపిడిఒ మస్తాన్‌వలి అన్నారు. గురువారం మండల పరిధిలోని పోలోపల్లె పాఠశాలలో విద్యార్థులకు ఏర్పాటు చేసిన క్రీడలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో ముందంజలో ఉన్నారని కావున ప్రతి వాటిలోను మహిళలు రాణించాలని కోరారు. చదువుతో పాటు క్రీడల్లో కూడా సత్తా చాటేందుకు ఉపాధ్యాయులు చొరవ చూపాలన్నారు. విద్యార్థుల్లో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలుగులోకి తీసుకొచ్చేందుకు ఉపాధ్యాయుల కృషి అవసరమని చెప్పారు. అనంతరం ఆయన క్రీడాకారులతో కరాచాలం చేసి క్రీడలను తిలకించారు.

చంద్రబాబును కలిసిన బిసి నాయకులు

ప్రజాశక్తి-బద్వేలు

పులివెందులలో జరిగిన జన్మభూమి కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు బద్వేలుకు చెందిన బిసి నాయకుడు కొలవలి వేణుగోపాల్ కలిసి జ్ఞాపికను అందించారు. సంక్షేమం అభివృద్ధి పథకాల అవగాహన సదస్సులో నియోజకవర్గ వ్యాప్తంగా అనేక కార్యక్రమాలు చేశారు. ఈ అభివృద్ధి సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వేణుని అభినిందించారు.

జన్మభూమిని విజయంతం చేయాలి

ప్రజాశక్తి -కడప అర్బన్

జన్మభూమి కార్యక్రమాన్ని అధికారులు ప్రణాళిక బద్ధంగా విజయంతం చేయాలని కలెక్టర్ బాబురావునాయుడు అధికారులకు అదేశించారు.గురువారం కాశినాయన మండల రెవెన్యూ తహశీల్దార్ కార్యాలయం నుండి వీడియో కాన్ఫిరెన్స్ నిర్వహించారు. జన్మభూమి జమ్మలమడుగు అర్డీఒ కార్యాలయం నుండి మార్కెటింగ్‌శాఖ మంత్రి అదినారాయణరెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చేనేత కార్మికులకు గుర్తింపు కార్డులు జారీ చేయుటకు చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. గుర్తింపు కార్డు జారీ చేస్తే పింఛన్ పొందడానికి అర్హులవుతారని అన్నారు. మైలవరం డ్యాం నుండి పెన్నాకు నీరు వదిలితే ఐదు గ్రామాలకు తాగునీటి అవసరం తీరుతుందన్నారు. జిల్లాలోని పత్రిక విలేకర్లలకు ఇంటి స్థలాల కేటాయింపునకు చర్యలు తీసుకోవాలని చెప్పారు. సిఎం ఆదేశాల మేరకు ఇంటి స్థలాలు మంజూరు చేస్తామన్నారు. వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించేలా ప్రజల్లో చైతన్యం కలిగించాలన్నారు. ఈనెల 31తేదీ నాటికి మరుగుదొడ్ల నిర్మాణం పూర్తి చేయాలని ఆదేశించారు. ఏడో తేదీనా జిల్లాలోనే అన్ని ప్రాంతాల్లో 5కె పకడ్బందిగా నిర్వహించాలన్నారు. కార్యాక్రమంలో జన్మభూమి మా ఊరు ఇంఛార్జీ వినయ్‌చంద్, విజయలక్ష్మీ, సిపిఒ తిప్పేస్వామి, ప్రాజెక్టుల సిఇ వరదరాజులు పాల్గొన్నారు.

ఒఎస్‌డిగా నయీం అస్మీ

ప్రజాశక్తి-కడప అర్బన్

2013 ఆర్ఆర్‌బ్యాచ్ ఐపిఎస్ ఆఫీసర్ ఎ.నయీం అస్మీ ఒఎస్‌డి(ఆపరేషన్) గురువారం బాధ్యతలను స్వీకరించారు. అనంతరం ఎస్పీ బాబుజీ అట్టాడను కలిశారు.ఈ సందర్భంగా ఆయన పూల బోకేతో స్వాగతం పలికారు. గతంలో ఎఎస్‌పిగా రామచోడవరంలో పనిచేశారు. ఈ ఏడాది పదోన్నతిపై ఒస్ఎడిగా నియమితులయ్యారు. గ్రేహ్యాండ్స్ ఇన్‌ఫెక్టర్ 2015లో పనిచేశారు. అనంతరం పదోన్నతిపై ఎఎస్‌పిగా కడపకు బదిలీయ్యారు. గతంలో జమ్మూ కాశ్మీర్‌లో పనిచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతలపై ప్రత్యేక నిఘా ఉంచామని చెప్పారు. ముఖ్యంగా ఆసాంఘీక కార్యాకాలపాలకు తావు లేకుండా చేసి ఉక్కుపాదం మోపుతామని అన్నారు. ప్రజా రక్షణకు నిరంతరం కృషి చేస్తామని తెలియజేశారు.



ఒఎస్‌డికి స్వాగతం పలుకుతున్న ఎస్పీ

చెత్తతో సంపదను సృష్టిస్తాం

ప్రజాశక్తి - నందలూరు

చెత్తతో సంపదను సృష్టించవచ్చని ప్రభుత్వ విప్ మేడా వెంకటమల్లికార్జునరెడ్డి, ఎపిఎండిసి వెంకయ్యాచౌదరి, ఆర్‌డిఒ వీరబ్రహ్మాంలు పేర్కొన్నారు. గురువారం మండలంలోని నాగిరెడ్డిపల్లె మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలోని నారాయణరాజుపేట గ్రామంలో ఎంపిపి మేడా పద్మజ, జడ్‌పిటిసి యల్లటూరు శివరామరాజు, సింగిల్‌విండో అధ్యక్షుడు మేడా విజయభాస్కర్‌రెడ్డి, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు సమ్మెట శివప్రసాద్ ఆధ్వర్యంలో చెత్త నుండి సంపద తయారీ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్వచ్ఛత సేవా కార్యక్రమంలో భాగంగా పరిశుభ్రతను పెంపొందించేందుకు కంకణం కట్టుకొన్నాయని అన్నారు. ఈ కేంద్రాల ద్వారా ఆన్‌లైన్‌లో 149 రూపాయలకు దొరికే కేజీ సేంద్రీయ ఎరువు కేవలం రూ.10కే లభ్యమవు తుందన్నారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి శ్రీనివాసులు, తహశీల్దార్ చంద్రశేకర్, ఎంపిడిఒ మల్లీశ్వరి, ఇఒర్‌డి ప్రసాద్, ఒంటిమిట్ట సిఐ రవికుమార్, ఎస్ఐ ప్రతాప్‌రెడ్డి, మాజీ ఆర్‌టిసి రీజనల్ చైర్మన్ యెద్దల సుబ్బరాయుడు, హాస్పిటల్ కమిటీ చైర్మన్ ఒంటిమిట్ట నరసింహారెడ్డి, టిడిపి మహిళ అధ్యక్షురాలు మల్లెల శ్రీవాణి, రాజంపేట వ్యవసాయ మార్కెట్ కమిటి అధ్యక్ష, ఉపాధ్యక్షులు చమర్తి సురేష్‌రాజు, తాటి సుబ్బరాయుడు, మండల టిడిపి అధ్యక్షులు లక్ష్మీనరసయ్య, ఎంపిటిసిలు తాటి లక్ష్మీదేవి, శ్రీరాములు, వార్డుమెంబర్ తోట శివశంకర్, టిడిపి నాయకులు ధనుంజయనాయుడు, నవాబ్‌జాన్, గౌస్‌పీర్, మండల కో ఆప్షన్ సభ్యులు మున్వర్‌బాష పాల్గొన్నారు.



చెత్తనుండి సంద తయారీ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న నాయకులు

13 మంది జూదర్లు అరెస్టు

ప్రజాశక్తి-లక్కిరెడ్డిపల్లి

జూదం అడుతున్న స్థావరం పై లక్కిరెడ్డిపల్లె పోలీస్‌లు అకస్మీక దాడి చేసి పలువురిని అరెస్ట్ చేసినట్లు ఎస్ సురేష్‌రెడ్డి తెలిపారు. గురువారం పోలీస్ స్టేషన్‌లో విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండల కేంద్రం లోనే దిన్నేపాడు గ్రామం పంచాయతీ పరిధిలోని అటవి ప్రాంతంలో దాదాపు 20మంది వరకు కలసి జుదం అడుతున్నారని సమచారం అందడంతో వెంటనే తమ సిబ్బంది తోకలసి దాడిచేసి 13మందిని అరెస్ట్ చేశామని ఏడుగురు పరారయ్యారు. వారి వద్ద నుంచి11.820 నగదును స్వాధీనం చేసుకున్నామని వెల్లడించారు. ఎవరైనా జూదం అడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు. జూదం అడుతున్నట్లు ఎవరైనా సమాచారం అందిస్తే వారి వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు. నాటుసారా, ఆసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా ఉంచామని తెలియజేశారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్

సమస్యలను పరిష్కరించేందుకే జన్మభూమి : మంత్రి 'ఆది'

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు

ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించే వేదిక జన్మభూమి అని మార్కెటింగ్ శాఖ మంత్రి ఆదినారాయణ రెడ్డి అన్నారు. 5వవిడత జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో భాగంగా గురువారం పట్టణ పరిధిలోని 11వార్డులో ఏర్పాటు చేసిన జన్మభూమి కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్యలు ఉత్పన్నం అయినపుడు వెంటనే పరిష్కరించాలని మంత్రి అన్నారు. గ్రామాలలో మౌళిక సదుపాయాలు కల్పిస్తున్నందున పట్టణ ప్రజలు తిరిగి స్వగ్రామాలకు చేరాలని ఆలోచిస్తున్నారన్నారు. ఉజ్వలపథకం కింద కేంద్ర ప్రభుత్వం గ్యాస్ పంపిణీ చేస్తోందన్నారు. పౌరసరఫరాల కార్పొరేషన్ చైర్మన్ లింగారెడ్డి మాట్లాడుతూ ప్రొద్దుటూరు నియోజకవర్గంలో ఇప్పటి వరకు 20వేల రేషన్‌కార్డులు మంజూరు చేశామన్నారు. టిడిపి ఇన్‌చార్జి వరదరాజులరెడ్డి మాట్లాడుతూ ప్రొద్దుటూరు మున్సిపాల్టిలో రూ.70కోట్ల నిధులున్నప్పటికీ తగిన సిబ్బంది లేకపోవడం వల్ల అభివృద్ధి పనుల్లో జాప్యం జరుగుతోందని తెలిపారు. కుందూ- పెన్నావరద కాలువను రూ.182కోట్లతో పూర్తి చేసి నీటి సమస్యను పరిష్కరిస్తామన్నారు. 226మంది చేనేత కార్మికులకు ఫించన్ మంజూరు చేశామన్నారు. మున్సిపల్ చైర్మన్ ఆసం రఘురామిరెడ్డి, నీటి పారుదల సంస్థ డైరెక్టర్ పురుషోత్తంరెడ్డి సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. జన్మభూమి ప్రత్యేక అధికారి మధుసూదన్‌రావు, కౌన్సిలర్లు గంటా సావిత్రమ్మ,జయశంకర్, మున్సిపల్ కమిషనర్ శేషన్న ప్రసంగించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు తలారి పుల్లయ్య, కాకుమాని ఆనంద్, టిడిపి నాయకులు, ప్రజలు పాల్గొన్నారు. జన్మభూమి కార్యక్రమంలో ప్రజలు కూర్చొనేందుకు కుర్చీలు ఏర్పాటు చేయకపోవడంతో నిలబడి అసహనాన్ని వ్యక్తం చేశారు.

కొద్ది సేపు ఉద్రిక్తత : -

మంత్రి ఆదినారాయణరెడ్డి పక్కాగృహాల గురించి ప్రసంగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం పేదలకు ఉచిత గృహ సౌకర్యం కల్పించిందని చెప్పే సమయంలో వైసిపి ఫ్లోర్ లీడర్ మురళీధర్‌రెడ్డి, నాయకులు షేక్‌షావల్లి, బంగార్‌రెడ్డి, పోసా భాస్కర్, ఆయిల్‌మిల్ ఖాజా అభ్యంతరం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం పేదలను మభ్యపెడుతోందని పక్కా గృహాలకై నగదు చెల్లించమని కోరుతోందని, ఫలితంగా 30 ఏళ్ళపాటు పేద లబ్దిదారులను అప్పుల పాలు చేస్తోందని తెలిపారు. ఈసందర్భంగా కొద్దిసేపు జన్మభూమి కార్యక్రమంలో ఉద్రిక్తత నెలకొంది. పోలీసులు సర్దిచెప్పడంతో కార్యక్రమం సజావుగా సాగింది.



మాట్లాడుతున్న మంత్రి ఆదినారాయణరెడ్డి



మాట్లాడుతున్న ప్రిన్సిపల్ వీరసుదర్శన్‌రెడ్డి

6న ఊరంతా సంక్రాంతి

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు

ప్రొద్దుటూరు శివారు ప్రాంతంలోని సాయిరాజేశ్వరి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజి (ఎస్‌ఆర్‌ఐటి) ఆద్వర్యంలో ఈనెల 6న ఊరంతా సంక్రాంతి కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ వీరసుదర్శన్‌రెడ్డి తెలిపారు. స్థానిక ప్రెస్‌క్లబ్‌లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. యుబిఇ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ హైదరాబాద్ వారి సౌజన్యంతో సంక్రాంతి పండుగను సాంప్రదాయ పద్దతిలో నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. 6వతేది ఉదయం 8.30గంటల నుండి పది, ఇంటర్, పాలిటెక్నిక్ విద్యార్థులకు సాంస్కృతిక పోటీలు (సోలో గ్రూప్ డ్యాన్సులు) మహిళలకు ముగ్గుల పోటీలు ఉంటాయని తెలిపారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేస్తామన్నారు. ముగ్గుల పోటీలో పాల్గొనే వారికి మధ్యాహ్నం ఉచిత భోజన వసతి కల్పించామన్నారు.

చంద్రన్న బీమా సద్వినియోగం చేసుకోండి

ప్రజాశక్తి - ముద్దనూరు

ప్రభుత్వం ప్రవేశపెట్టి న చంద్రన్న భీమా పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆర్‌డిఒ నాగన్న అన్నారు. గురువారం మండల పరిధిలోని కొలవలి గ్రామంలో 5విడత జన్మభూమి మాఊరు గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్‌డిఒ మాట్లాడుతూ రెండు నెలల కిందట మృతి చెందిన కొలవలి గ్రామానికి చెందిన గంగాధర్ భార్య లక్ష్మిదేవికి రూ.5లక్షలు చంద్రన్న బీమా మంజూరు పత్రాన్ని ఆర్‌డిఒ అందించారు. చంద్రన్న బీమా సభ్యత్వం తీసుకున్న 43మంది విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు అందజేశారు. ఫించన్లు, గృహాలు, రేషన్‌కార్డుల కోరకు 150 అర్జీలు వచ్చినట్లు తహశీల్దార్ రమా తెలిపారు. మండల పరిధిలోని ఓబుళాపురం గ్రామంలో నిర్వహించిన జన్మభూమి మాఊరు గ్రామసభల్లో ఫించన్లు, రేషన్ కార్డు, గృహాలకు సంబంధించిన 29 అర్జీలు వచ్చినట్లు ఎంపిడిఒ మనోహర్‌రాజు తెలిపారు. జాతీయ రహదారి నుంచి గ్రామంలోకి రావాలంటే సమస్యగా ఉందని రోడ్డును ఏర్పాటు చేయాలని గ్రామస్థులు సభ దృష్టికి తెచ్చారు. రేషన్‌కార్డులు మంజూరు చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎంఇ సులోచన, ఎపిఎం భాగ్యశ్రీ, మల్లిఖార్జున్, నారాయణరెడ్డి, ఎంఇఒ విజయభాస్కర్‌రెడ్డి, సుజనశ్రీ పాల్గొన్నారు.

దీక్ష చేపట్టి విజయం సాధించాం : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు

ప్రొద్దుటూరులోని పేద చేనేత కార్మికుల పింఛన్ విషయంలో నిరసనగా రిలే నిరాహారదీక్షలు చేపట్టి విజయం సాధించామని ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి అన్నారు. 77మంది చేనేతలకు జన్మభూమి కార్యక్రమంలో మంత్రి ఆదినారాయణరెడ్డి చేతులమీదుగా గురువారం పంపిణీ చేయడం సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా దీక్షా శిబిరంలో ఎమ్మెల్యే విలేకరులతో మాట్లాడారు. 77మంది చేనేతలకు పింఛన్ ఇవ్వాలని నెలరోజుల కిందట మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టి విషయాన్ని ఆయన గుర్తు చేశారు. 77మంది చేనేత కుటుంబ సభ్యులకు ఈనెల12వతేది సంక్రాంతి కానుకగా దుస్తులు ఇచ్చి ఆడపడుచు లాంఛనాలు నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



కాలిపోయిన విద్యుత్ వైర్లు

ఎస్‌బిఐలో షార్ట్‌సర్క్యూట్

ప్రజాశక్తి - కడపఅర్బన్

ఎర్రముక్కపల్లె ఎస్‌బిఐలో తెల్లవారు జామున మూడుగంటల ప్రాంతంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో వైర్లు పూర్తిగా కాలిపోయాయి. విధి నిర్వహణలో ఉన్న పోలీసులు బ్యాంక్ వైపువెళుతుండగా బ్యాంక్‌లో విద్యుత్ వైర్లు కాలి మంటలు రావడం గమనించి ఫైర్ ఇంజన్, ఎస్‌బిఐ అధికారులకు సమాచారం అందజేశారు. దీంతో పాటు విద్యుత్ సరఫరాలను ఆపివేయించారు. సమాచారం అందిన వెంటనే ఎస్‌బిఐ అధికారులు అక్కడి చేరుకుని బ్యాంక్ తాళాలు తెరచారు. ఎలుకలు విద్యుత్ వైర్లు కొరకడంతో స్కార్ట్ సర్క్యూట్ అయినట్లు గుర్తించారు. కంప్యూటర్లు, నగదు, ఇతర వస్తువులకు ఎలాంటి నష్టం వాటిల్లలేదు. విద్యుత్ వైర్లు, కొంత వరకు ఫర్నీచర్ మాత్రం కాలిపోయింది. షార్ట్ సర్క్యూట్ వల్ల రూ.50వేలలోపు నష్టం వాటిల్లి ఉంటుందని బ్యాంక్ అధికారులు భావిస్తున్నారు. బ్యాంక్ కార్యకలాపాలు వీలైన త్వరంలో పూర్తి చేయడానికి కృషి చేస్తున్నాట్లు అధికారులు తెలియజేశారు.

ఉపాధ్యాయులకు పెన్షన్ సామాజిక భద్రత

ఉపాధ్యాయ పిడిఎఫ్ ఎంఎల్‌సి కత్తి నరసింహారెడ్డి



'కత్తి'కి వినతిపత్రం అందిస్తున్న ఐటిఐ కళాశాల సిబ్బంది

ప్రజాశక్తి- జమ్మలమడుగు

ఉపాధ్యాయులకు పెన్షన్ సామాజిక భద్రత అని ఉపాధ్యాయ పిడిఎఫ్ ఎంఎల్‌సి కత్తి నరసింహారెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని పాఠశాలలో, ఐటిఐ కళాశాలలను ఆయన సందర్శించారు. ఈ క్రమంలో ఆయా శాఖల నుంచి వినతిపత్రాలు అందుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న పెన్షన్ సదుపాయాన్ని లేకుండా చేయడం దారుణమన్నారు. వెంటనే సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానం తెచ్చి ఉద్యోగ, ఉపాధ్యాయులకు సామాజిక భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమస్యపై ఉద్యోగ, ఉపాధ్యాయులు చేస్తున్న ప్రతి పోరాటానికి తమ మద్దతు ఉంటుందన్నారు. అర్ధవేతన సెలవుపై మూడు రకాలు ఉత్తర్వులు ఇవ్వడం అర్ధరహితమన్నారు. మే, 2010 నుంచి పదవీ విరమణ పొందిన వారికి 398/- రూపాయలతో పని చేసిన ఉపాధ్యాయు లకు నోషనల్ ఇంక్రిమెంట్లు రావాలని పలుమార్లు మంత్రిని, అధికారులను కలిశామన్నారు. పాలిటెక్నిక్ కళాశాలలో పని చేస్తున్న అధ్యాపకులకు 7వ వేతన స్కేళ్లు జాప్యం లేకుండా చెల్లించాలని సంబంధిత మంత్రి దృష్టికి ఆర్థిక శాఖ దృష్టికి తీసుకెళ్లామన్నారు. ఎయిడెడ్ ఉపాధ్యాయులు, అధ్యాపకులకు 010పద్దు కింద జీతాల ఉత్తర్వులు ఇవ్వడం హర్షనీయమన్నారు. కార్యక్రమంలో ఎస్‌టియు రాష్ట్ర కార్యదర్శి గురుకుమార్, రాష్ట్ర కౌన్సిలర్ రంగేశ్వరరెడ్డి, జిల్లా భాద్యులు పార్ధసారథి, సంజీవరాయుడు, శివారెడ్డి, శివకుమార్‌రెడ్డి, జనార్దన్‌రెడ్డి, ప్రసాద్‌బాబు, ప్రతాప్‌రెడ్డి పాల్గొన్నారు.

ముస్లిం మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ

ప్రజాశక్తి - మైదుకూరు

మైదుకూరు మున్సిపాల్టీ పరిధిలోని 9 వార్డులో జన్మభూమి కార్యక్రమంలో భాగంగా మైనార్టీ కార్పొరేషన్ వారి సహకారంతో మోబిన్ మహిళ మండలి ఆధ్వర్యంలో వంద మంది ముస్లిం మహిళలకు కుట్టుమిషన్లు పంపిణీ చేశారు. కార్యక్రమానికి టిడిపి ఇన్‌చార్జి పుట్టా సుధాకర్‌యాదవ్, ముస్లిం మైనార్టీ నాయకులు అమీర్‌బాబు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రెడ్యం వెంకటసుబ్బారెడ్డి పాల్గొన్నారు. ప్రభుత్వం ముస్లిం మైనార్టీకు అనేక పథకాలు చేపట్టి వారి అభివృద్ధికి కృషి చేస్తోందని అన్నారు. మహిళలు స్వయం ఉపాధి సాధిస్తే కుటుంబం ఆర్థికంగా అభివృద్ధి చెందుతుందన్నారు. ప్రభుత్వ ఉద్యోగాలపై ఆధారపడకుండా ప్రతి ఒక్కరు వృత్తి శిక్షణలో నైపుణ్యం సాధించాలని తెలిపారు. కార్యక్రమంలో రెడ్యం వెంకటసుబ్బారెడ్డి, ఉర్దూ అకాడమీ చైర్మన్, డైరెక్టర్లు, మున్సిపల్ చైర్మన్ రంగసింహ, పట్టణాధ్యక్షుడు దాసరి బాబు, మార్కెట్ యార్డు చైర్మన్ సుధాకర్‌రెడ్డి, కౌన్సిలర్ భారతీ దేవి, ఎపి రవీంద్ర, కిట్టు, సుబ్బయ్య, మారుతి, అబ్దుల్లా నాయబ్ పాల్గొన్నారు.

హేమాంబర్‌రెడ్డికి డాక్టరేట్

ప్రజాశక్తి - జమ్మలమడుగు

జమ్మలమడుగు నియోజకవర్గ పరిధిలోని మైలవరం మండలం దొమ్మర నంద్యాల జిల్లా పరిషత్ పాఠశాలలో ఫిజికల్ డైరెక్టర్‌గా పని చేస్తున్న హేమాంబర్‌రెడ్డికి డాక్టరేట్ ప్రధానం చేశారు. తమిళనాడు రాష్ట్రంలోని తమిళనాడు వ్యాయామ విశ్వవిద్యాలయం డాక్టరేట్‌ను వ్యాయామ విద్యలో ప్రధానం చేశారు. 'ఎంపిక చేసుకున్న పాఠశాల బాలుర మధ్య నేల మీద, నీటిలో కసరత్తుల యొక్క శారీరక పటుత్వంపై ప్రభావం అనే అంశంపై పరిశోధన చేశారు. ఈ పరిశోదనకు పరిశోదన పర్యవేక్షకులుగా ఆచార్యులు డాక్టర్ డి. మణి ఆజాగు వ్యవహరించారు. ఈ పరిశోధనలో బడి పిల్లలలో శారీరక పటుత్వం పెంచేలా చేసే కసరత్తులు నేలపై కంటే నీటిలో చేస్తే మంచి ఫలితాలు వస్తాయని తేల్చారు. ఈ పరిశోధన తనలాగా పాఠశాలలో పని చేసే ఉపాధ్యాయులకు ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. అనంతరం హేమాంబర్‌రెడ్డిని రాష్ట్ర వ్యాయామ విద్యా పర్యవేక్షకులు భానుమూర్తి రాజు, ప్రాంతీయ వ్యాయామ విద్యా పర్యవేక్షకులు ఎస్.రామక్రిష్ణ, ప్రొద్దుటూరు డివిజన్ ఉప విద్యాశాఖాదికారి శ్యామలమ్మ, దొమ్మర నంద్యాల పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.ఎన్.ప్రతాప్‌రెడ్డి, మండల విద్యాశాఖాధికారి మస్తాన్‌రెడ్డి, విశ్రాంత వ్యాయామ విద్యా ఆచార్యులు డాక్టర్ పి. చిన్నపరెడ్డి, యోగివేమన విశ్వవిద్యాలయం, వ్యాయామ విద్యావిభాగం అధిపతులు రామసుబ్బారెడ్డి అభినందించారు.



డాక్టరేట్ అందుకున్న హేమాంబర్‌రెడ్డి